

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 26, జులై 2026 16 పేజీలు


సిరిసిల్లలో ఏసీబీ పేరుతో

సైబర్ పంజా..!

భయమే పెట్టుబడిగా బెదిరింపు కాల్స్...


ప్రభుత్వ ఉద్యోగులే టార్గెట్! .. రూ. 1,50,000 కాజేసిన కేటుగాళ్లు

సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం డిఎస్పి నాగేంద్ర చారి



2లో

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ఇన్నాళ్లూ డిజిటల్ అరెస్టులు, కేవైసీ అప్‌డేట్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో సామాన్యుల జేబులకు చిల్లులు పొడిచిన సైబర్ నేరగాళ్లు. ఇప్పుడు తమ రూటు మార్చారు. రక్షించాల్సిన చట్టాన్నే ఆసరాగా చేసుకుని, ప్రభుత్వ అధికారులనే భయాందోళనకు గురిచేసే కొత్త తరహా మోసానికి తెరలేపారు. “మీపై ఏసీబీ కేసు నమోదైంది... వెంటనే మాట్లాడకపోతే అరెస్ట్ చేస్తాం“ అంటూ ఏసీబీ అధికారుల పేర్లతో నకిలీ కాల్స్ చేస్తూ లక్షల రూపాయలు గుంజుతున్న ఉదంతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.



2లో

హుజురాబాద్ నియోజకవర్గంలో

సింగిల్ విండో అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ పూర్తి..

ఆగష్టు 3 తర్వాతే.. ప్రకటనే తర్వాయి..? ఈ నెల 27న హైకోర్టులో హియరింగ్..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: సృష్టిలో మూడు కోట్ల జీవరాసులలో మానవజీవితం మహోన్న తమైనది. అందులో రాజకీయ రంగంలో అడుగు వేసిన వ్యక్తులు బయట పడడం అంత ఆషామాషీ కాదు. మనిషి అంటేనే ఆశాజీవి.. కూడు, వస్త్రం, గూడు ఈ మూడు ఉంటే సరిపడే రోజులు కావు.. లక్షల కోట్ల ఆస్తులు ఉన్న ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కులు బలంగా ఉండడంతో గ్రామపంచాయితీ వార్డు మెంబర్ మొదలుకుని భారత ప్రధాని, రాష్ట్రపతి వరకు అనేక హోదాలలో రాజకీయ (పొలిటికల్ పవర్ కోసం) నిత్యం పరితపించే వారు నేటి సమకాలిన రాజకీయాలలో కొకొల్లలు. అంటే అతిశయోక్తి కాదు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో 11 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు పనిచేస్తు ఉన్నాయి. గత ప్రభుత్వంలో సహకార సంఘాలలో రైతుల ఓట్ల ద్వారా గెలుపొందిన పాలకవర్గాలు మొన్నటి వరకు కొనసాగి తిరిగి న్యాయస్థానం జోక్యంతో యధావిధిగా పాత పాలకవర్గాలు పనిచేస్తున్నాయి. రెండు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసింది.

ప్రాధాన్యతను సంతరించుకున్న

తొలి ఏకాదశి

ఉపవాస దీక్షల ఆచరణ

హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహణ

దైవస్మరణలో గడిపితే సద్గతుల ప్రాప్తి

అశ్వమేధ యాగం నిర్వహణతో తొలగనున్న పాపాలు

అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ జరుపుకునే తొలి పండుగ



2లో

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో : తొలి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామున తలంటు స్నానాల ను ఆచరించి భక్తులు ఆలయాలను సందర్శించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భగవంతుడి కృపకు పాత్రులయ్యారు. ప్రతి ఏకాదశికి ప్రాధాన్యత ఉన్నప్పటికీ తొలి ఏకాదశి మాత్రం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. కాల పురుషుడైన శ్రీ మహా విష్ణువు దక్షణాయనం ప్రారంభమైన ఆషాడశుద్ధ ఏకాదశి నుంచి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగ నిద్రలో ఉంటాడు.



ఎల్‌నినో ప్రభావాన్ని ప్రచారం చేయాలి

రైతాంగానికి పూర్తిస్థాయిలో వివరించాలి

ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎల్ నినో ప్రభావాన్ని రైతాంగానికి ప్రజలకు అర్థం అయ్యేలా ప్రచారం చేయాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్, కౌన్సిలర్స్, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.

5లో

సిరిసిల్లలో ఏసీబీ పేరుతో సైబర్ పంజా!


భయమే పెట్టుబడిగా బెదిరింపు కాల్స్...

ప్రభుత్వ ఉద్యోగులే టార్గెట్!

రూ. 1,50,000 కాజేసిన కేటుగాళ్లు

సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం డిఎస్పి నాగేంద్ర చారి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ఇన్నాళ్లూ డిజిటల్ అరెస్టులు, కేవైసీ అప్‌డేట్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో సామాన్యుల జేబులకు చిల్లులు పొడిచిన సైబర్ నేరగాళ్లు... ఇప్పుడు తమ రూటు మార్చారు. రక్షించాల్సిన చట్టాన్నే ఆసరాగా చేసుకుని, ప్రభుత్వ అధికారులనే భయాందోళనకు గురిచేసే కొత్త తరహా మోసానికి తెరలేపారు. "మీపై ఏసీబీ కేసు నమోదైంది... వెంటనే మాట్లాడకపోతే అరెస్ట్ చేస్తాం" అంటూ ఏసీబీ అధికారుల పేర్లతో నకిలీ కాల్స్ చేస్తూ లక్షల రూపాయలు గుంజుతున్న ఉదంతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల సిరిసిల్ల జిల్లాకు చెందిన ఇద్దరు విద్యుత్ శాఖ (ఎన్పీడీసీఎల్) ఉద్యోగులకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయి. అవతలి వ్యక్తి తాను ఏసీబీ డిప్యూటీ సూపరింటెండెంట్ (డీఎ స్పీ) అని పరిచయం చేసుకున్నాడు. "మీపై అవినీతి ఆరోపణల ఫిర్యాదు వచ్చింది. ఇప్పటికే విచారణ పూర్తయింది, త్వరలోనే ముందస్తు సమాచారం లేకుండా అరెస్ట్ చేయడానికి ఆదేశాలు వచ్చాయి. ఈ కేసు నుంచి బయటపడాలంటే మేము చెప్పిన ఖాతాకు వెంటనే డబ్బులు పంపాలి" అని తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చారు. పోలీస్, ఏసీబీ పేర్లు వినగానే ఆందోళనకు గురైన ఆ ఇద్దరు ఉద్యోగులు... తాము ఎలాంటి తప్పు చేయకపోయినా, ఎక్కడ తమ ఉద్యోగానికి లేదా సమాజంలో గౌరవానికి భంగం వాటిల్లుతుందోనన్న భయంతో నేరగాళ్లు చెప్పిన అకౌంట్లకు రూ. 1.50 లక్షలు బదిలీ చేశారు. ఆ తర్వాత తీరిగ్గా ఆరా తీస్తే కానీ అది సైబర్ కేటుగాళ్ల పనని తేలలేదు.



తప్పు చేయకపోతే భయం ఎందుకు?

ఈ ఘటనపై జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తోంది. "నిజంగా ఎలాంటి అక్రమాలకు పాల్పడనప్పుడు, సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు భయపడి అంత పెద్ద మొత్తంలో డబ్బులు ఎందుకు చెల్లించాల్సి వచ్చింది?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు కేవలం బాధితుల ఖిసామాజిక భయాన్నిఖి క్యాష్ చేసుకుంటున్నారు. కేసు నమోదైతే డిపార్ట్‌మెంట్‌లో చెడ్డపేరు వస్తుందనే ఆందోళనను, తక్షణ మానసిక ఒత్తిడిని నేరగాళ్లు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేం ద్ర చారి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల అప్రమ త్తత అవసరమని ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోందని, బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆయన పలు ముఖ్యమైన సూచనలు చేశారు:

ఏసీబీ, పోలీసులు డబ్బులు అడగరు

ప్రభుత్వ విచారణ సంస్థలైన ఏసీబీ, సీబీఐ, లేదా పోలీసులు ఏనాడూ ఫోన్ చేసి కేసుల నుంచి మినహాయింపు కోసం డబ్బులు డిమాండ్ చేయరు. డిజిటల్ అరెస్ట్ అనేది ఒక అబద్ధం. చట్టంలో ఖిడిజిటల్ అరెస్ట్ఖి లేదా ఫోన్ కాల్స్ ద్వారా అరెస్ట్ బెదిరింపులు చేసే విధానం లేదు. నేరగాళ్లు మిమ్మల్ని ఆలోచించే సమయం ఇవ్వకుండా భయపెడతారు. అలాంటి కాల్స్ రాగానే వెంటనే కాల్ కట్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సందేహం ఉంటే ఆఫీసులను సంప్రదించండి. ఎలాంటి నోటీసులు లేకుండా ఫోన్లలో వచ్చే బెదిరింపులను అస్సలు నమ్మవద్దు.ఒకవేళ మీరు లేదా మీ పరిధిలోని వారు ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే సమయాన్ని వృథా చేయకుండా తక్షణమే స్పందించండి. నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయండి.

జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ, పోలీసింగ్ విధానాలపై సమగ్ర సమీక్ష

ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పారదర్శక, సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు దిశానిర్దేశం

జగిత్యాల పోలీసుల పనితీరుకు డీఐజీ ప్రశంసలు

జగిత్యాల జిల్లా పర్యటనలో బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్,

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్, శనివారం జగిత్యాల జిల్లాలో పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం (డీపీఓ)తో పాటు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి జిల్లా పోలీసింగ్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రత, దర్యాప్తు ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ముందుగా జిల్లా పోలీస్ గెస్ట్ హౌస్ కి చేరుకున్న డీఐజీకి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ రికార్డులు, ఎఫ్ఐఆర్‌లు, కేసు డైరీలు, సీసీటీఎన్ఎస్ నమోదు, స్టేషన్ పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవల తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా నమోదు చేసి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. దర్యాప్తు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, శాస్త్రీయ ఆధారాలతో కేసులను విచారించి కోర్టుల్లో శిక్షల శాతం పెంచే విధంగా పనిచేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ద్వారా ప్రజల్లో పోలీసులపై మరింత విశ్వాసం పెరుగుతుందని తెలిపారు.ఈ సందర్భం గా పోలీస్ స్టేషన్ ఆవరణం లో మొక్కను నాట్టారు. అనంతరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న డీఐజీ కార్యాలయ పరిసరాలను పరిశీలించి, అక్కడ పనిచేస్తున్న వివిధ విభాగాలను సందర్శించారు. ముఖ్యంగా స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో కార్యాలయాలను పరిశీలించి నిర్వహిస్తున్న రికార్డులు, డిజిటల్ డేటా నిర్వహణ, సమాచార సేకరణ విధానం, సాంకేతిక వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ బ్రాంచ్ ద్వారా జిల్లాలో శాంతిభద్ర తలకు సంబంధించిన సమాచార సేకరణ, ముందస్తు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సామాజిక మాధ్య మాల ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, వదంతులను ఎప్పటికప్పుడు పర్యఎ క్షించి వాటిపై వెంటనే స్పందించాలని ఆదేశించారు.ఐటీ కోర్ విభాగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల ఛేదనలో సాధిస్తున్న పురోగతిని తెలుసుకున్నారు. సీసీటీవీ విశ్లేషణ, డిజిటల్ ఆధారాల సేకరణ, డేటా అనాలిసిస్, సైబర్ నేరాల దర్యాప్తులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.డీసీఆర్‌బీ కార్యాలయంలో నేర గణాంకాలు, పెండింగ్ కేసులు, వారెంట్‌లు, నిందితుల వివరాలు, నేర విశ్లేషణకు సంబంధించిన రికార్డుల ను పరిశీలించారు. ప్రతి రికార్డు నవీకరించబడేలా చర్యలు తీసుకోవాలని, డేటా ఖచ్చితత్వాన్ని కాపాడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయం, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్



సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొం టూ అధికారులు, సిబ్బందిని డీఐజీ ఆర్. భాస్కరన్, ప్రత్యేకంగా అభినం దించారు.డీఐజీ గారి వెంట జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపిఎస్ గారు, సీఐలు, ఎస్.ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే పనులకు భూసేకరణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశంపెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రైల్వే పనులకు భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం రోజు జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు తో కలిసి దక్షిణ మధ్య రైల్వే, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ఓదెల, పెద్దపల్లి, రామగుండం, అంతర్గాం మండలాల్లో ప్రతిపాదిత రోడ్డు ఓవర్ బ్రిడ్జ్‌లు ఆర్ఓబీ, రోడ్డు అండర్ బ్రిడ్జ్‌లు ఆర్ యూబీ, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు ఎఫ్ ఓబీ నిర్మాణాలకు సంబంధించిన భూసేకరణ పురోగతిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో చేపడుతున్న రైల్వే లైన్ల విస్తరణ, ఆధునీకరణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రైల్వే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనులు ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణను రెవెన్యూ అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు కనీస ఇబ్బందులు కలగకుండా రైల్వే అధికారులు అలైన్‌మెంట్‌ను ఖరారు చేసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. రైల్వే వంతెనలు, అండర్ బ్రిడ్జ్‌ల నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు లెవల్ క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్లు ఓదెల వనజ, పెద్దపల్లి రాజయ్య, అంతర్గాం, రామగుండం తహసీల్దార్లు, ఏడీ సర్వేయర్, దక్షిణ మధ్య రైల్వే భూసేకరణ నిపుణులు పి దేవరాజు, సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు హరిహరాచారి, ఓంప్రకాశ్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతను సంతరించుకున్న

తొలి ఏకాదశి

ఉపవాస దీక్షల ఆచరణ

హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహణ

దైవస్మరణలో గడిపితే సద్గతుల ప్రాప్తి

అశ్వమేధ యాగం నిర్వహణతో తొలగనున్న పాపాలు

అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ జరుపుకునే తొలి పండుగ

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో : తొలి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామున తలంటు స్నానాల ను ఆచరించి భక్తులు ఆలయాలను సందర్శించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భగవంతుడి కృపకు పాత్రులయ్యారు. ప్రతి ఏకాదశికి ప్రాధాన్యత ఉన్నప్పటికీ తొలి ఏకాదశి మాత్రం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. కాల పురుషుడైన శ్రీ మహా విష్ణువు దక్షణాయనం ప్రారంభమైన ఆషాడశుద్ధ ఏకాదశి నుంచి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగ నిద్రలో ఉంటాడు. ఈ ప్రారంభ రోజును తొలి ఏకాదశి, శయన ఏకాదశి, దేవ శయన ఏకాదశిగా పిలుస్తారు. సంవత్సరంలో 24 ఏకాదశులు వస్తాయి. తొలి ఏకాదశి గురించి పౌరాణిక గాథలెన్నో ఉన్నాయి. వరాహ పురాణం ప్రకారం కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడిని సంహరించే క్రమంలో అలసిన శ్రీమహావిష్ణువు ఒక గుహలో నిద్రిస్తాడు. ఆయన శరీరం నుండి ఒక స్త్రీ ఆవిర్భవించి రాక్షసుడిని సంహరించింది. ఆమెనే విష్ణు ప్రియ. ఏకాదశి అనే పేర్లతో పిలుస్తారు. ఆమె తన పేరిట ఒక తిథి ఏర్పడాలని ఆ రోజున దైవస్మరణలో గడిపిన వారికి సద్గతులు ప్రాప్తించాలని ప్రార్థించగా శ్రీహరి వరమిచ్చాడు. నాటినుండి ప్రజలు ఏకాదశి వ్రతాన్ని చేసుకుంటారు. తొలి ఏకాదశి రోజు ఉపవాసం, జాగరణ రెండు చేస్తే 1000 అశ్వమేధ యాగాలు చేసిన ఫలం వస్తుందని తెలిసి తెలియక చేసిన పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. మనిషికి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు ఉంటాయి. వాటన్నిటిని ఒకటిగా చేస్తుంది అంతర్వేంద్రియమైన మనసు. ఈ 11 ను కలిపి ఏకాదశిగా భావిస్తారు. చెడును జయించాలి. పాడిపంటలు శోబిల్లె తొలి కాలం. అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ జరుపుకునే మొదటి పండుగ తొలి ఏకాదశి. ఏ మంచి పని ప్రారంభించిన దశమి, ఏకాదశుల కోసం ఎదురు చూడడం ప్రజలకు అలవాటు. ఆషాడ మాసం శుక్ల పక్ష ఏకాదశి రోజు విష్ణుమూర్తి పాల కడలిపై యోగా నిద్రలోకి వెళ్లే సందర్భాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కావడంతో శయన ఏకాదశి అని అంటారు. సతీ సక్కుబాయి శయన ఏకాదశి రోజే మోక్ష ప్రాప్తి పొందింది. తొలి ఏకాదశి రోజు యోగ నిద్రకు ఉపక్రమించే విష్ణువు తిరిగి నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి రోజు మేల్కొంటాడు. ఈ ఏకాదశిని పద్మ ఏకాదశిగా పిలుస్తారు. ఈ యోగ నిద్ర భూమిపై రాత్రి సమయాలు పెరుగుతాయి అనేదానికి సూచన. భవిష్యత్తు పురాణంలో కృష్ణుడు ధర్మరాజుకు ఈ ఏకాదశి మహత్యం వివరించాడని ఉంది. దీనిని ఉత్తాన ఏకాదశి అంటారు. గ్రామాల్లోని వివిధ ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. శ్రీ కోదండ రామస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి తదితర దేవాలయాల్లో హనుమాన్ చాలీసా పారాయణము, విష్ణు సహస్రనామ పారాయణాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. భగవంతుడి కృపకు పాత్రులయ్యారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. ఉదయాన్నే గృహాలను శుభ్రంగా కడిగి తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాల అర్చకులు తొలి ఏకాదశి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ దేవాలయాలలో తొలి ఏకాదశి వేడుకలు అంబరాన్ని అంటాయి. జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో తొలి ఏకాదశి వేడుకలు భక్త శ్రద్ధలతో జరుపుకున్నారు. పలువురు రైతులు వర్షాలు కురవాలని భగవంతుని ప్రార్థించారు. జూలై మాసంలో ఆశించిన వర్షాపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయ పనులు వెనక పట్టు పట్టాయి. ఏరు ముందా, ఏకాశిముందా అనే సామెత ప్రకారం ఈసారి ఏకాదశి ముందు వచ్చింది. ఏరు రాలేదు. దీంతో రైతులు తీవ్ర నిరుత్సాహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో వర్షాలు బాగా కురవాలని ప్రత్యేక పూజలు చేపట్టారు. వరుణ దేవుడు కనికరించాలని వేడుకున్నారు.



ముగిసిన శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు

వేములవాడ, ప్రభాతవార్త:



ఐదు రోజుల పాటు ఆధ్యాత్మిక వైభవంతో వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు, వేద స్మార్త పరీక్షా మహోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ నెల 21న ప్రారంభమైన ఈ సదస్సు, మహోత్సవాలు విజయవంతంగా పూర్తయ్యాయి. దేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి వచ్చి వేద విద్యార్థులు, వేద పండితులు పాల్గొని వివిధ వేద శాఖలకు సంబంధించిన పరీక్షలు, మంత్ర పారాయణాలు, పుష్పార్చనలు, ఆధ్యాత్మిక చర్చా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐదు రోజుల వేద స్మార్త పరీక్షా మహోత్సవాల్లో మొత్తం 130 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 124 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆరుగురు విద్యార్థులు అనుత్తీర్ణులయ్యారు. సుమారు 40 మంది పరీక్షాధికారులు పరీక్షల నిర్వహణలో పాల్గొని, పారదర్శకంగా పరీక్షలను నిర్వహించారు. అనుత్తీర్ణులైన 6 గురు విద్యార్థులు నిరుత్సాహపడకుండా వచ్చే ఏడాది మరింత కృషి చేసి, ఉత్తీర్ణత సాధించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేద పాఠశాల ప్రిన్సిపల్ అన్నవరం ఆంజనేయ శర్మ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఐదు రోజుల పాటు ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు, పరీక్షాధికారులు, భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేద సంస్కృతి పరిరక్షణకు, సనాతన ధర్మ ప్రచారానికి, భావితరాలకు భారతీయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించడానికి వేములవాడలో నిర్వహించిన ఈ అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు, వేద స్మార్త పరీక్షా మహోత్సవాలు ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచాయని నిర్వహకులు పేర్కొన్నారు.

బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహణ

ఓటరు జాబితా సర్వే, కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపు

బీర్‌పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూరు గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య అధ్యక్షతన బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోమన్ పల్లి గ్రామ సర్పంచ్ సిపతి స్వాతి రమేష్ హాజరైనారు.ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్వే) ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులు నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కేంద్ర నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రతి ఇంటికి చేరేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.గ్రామ స్థాయిలో బీజేపీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని సమావేశంలో తీర్మానించారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పాత రమేష్, మండల ఉపాధ్యక్షుడు గర్స కుర్తి రమేష్, కొల్వాయి ఉప సర్పంచ్ జక్కుల నాగరాజు, ప్రధాన కార్యదర్శులు బండారి రవి, కందుకూరు లక్ష్మణ్ నాయకులు కొండ మల్లేష్, ఉయ్యాల స్వామి, పెండ్యాల ప్రతాప్,మామిడి పెల్లి లింగన్న, ఉమేష్ రెడ్డి, కస్తూరి లక్ష్మణ్, సామల గంగాధర్, రాపర్తి గంగాధర్ మరియు వివిధ గ్రామాల నాయకులు

దాతల సాయాన్ని మరచిపోము

-నిరుపేద యువతికి రూ.92,150 డిపాజిట్ బాండ్ అందజేత

-సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

- సామాజిక సేవకురాలు నమిలకొండ సాకేత

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



దాతల నుంచి వచ్చిన ప్రతి రూపాయి సద్వినియోగం చేసి ఒక నిరుపేద కుటుంబానికి అందజేశామని సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సామాజిక సేవకురాలు నెమలికొండ సాకేత పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిరుపేద కుటుంబ సభ్యులతో సామాజిక సేవకురాలు సాకేత విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజగిత్యాల పట్టణంలోని వాణినగర్‌కు చెందిన నిరుపేద యువతి ఐలేని లక్ష్మి కుటుంబం 2018 సంవత్సరంలో తీవ్ర విషాదాన్ని ఎదుర్కొంది. ఆమె అక్క జోష్న అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా కుటుంబం వద్ద డబ్బులు లేని దుస్థితి నెలకొంది అన్నారు. ఈ విషయం స్థానిక మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో నేను స్పందించానని పేర్కొన్నారు.తోటి పాత్రికేయుడు మహేష్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకొని ప్రముఖ దాతలు అడ్వకేట్ మదన్‌మోహన్, ఎస్‌కేఆర్ కన్స్‌క్షన్స్ ఇంజనీర్ శేఖర్ , కొందరు పాత్రికేయులు తదితరుల సహకారంతో అనేక మంది దాతలను సమీకరించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాను అన్నారుఅయితే, దాతలు అందించిన మొత్తాన్ని తక్షణ అవసరాలకు పూర్తిగా ఖర్చు చేయకుండా, భవిష్యత్తులో చిన్నారి లక్ష్మికి ఉపయోగపడేలా ఆలోచించి, అప్పట్లో మైనర్‌గా ఉన్న ఆమె పేరుపై రూ.49,000లను ఫిక్స్డ్ డిపాజిట్ చేశాము అన్నారు ఎనిమిదేళ్లపాటు ఆ డిపాజిట్‌ను భద్రంగా కొనసాగించగా, 2026లో బాండ్ మెచ్యూరిటీతో ఆ మొత్తం రూ.92,150లకు చేరింది అన్నారు ప్రస్తుతం లక్ష్మి మేజర్ కావడంతో, ఆమె భవిష్యత్తు ముఖ్యంగా వివాహ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మీడియా , తల్లి ఐలేని రాజశ్రీ, ప్రభు సమక్షంలో ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్‌ను ఐలేని లక్ష్మికి అందజేశాము అన్నారు.దాతలు నమ్మకంతో అందించిన ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా ఎనిమిదేళ్లపాటు భద్రపరిచి, సరైన సమయంలో లబ్ధిదారురాలికి అందించడం తన బాధ్యతగా భావించానని తెలిపారు. సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని, దాతల సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు.ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులకు, సహకరించిన దాతలకు, కార్యక్రమానికి హాజరైన మీడియా మిత్రులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని పట్టణంలోని దేవాలయాలు శనివారం భక్తులతో కిక్కిరిశాయి. తెల్లవారుజాము నుంచే ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఆలయాలకు చేరుకుని శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గోవింద నామస్మరణ, భజనలు, వేదమంత్రాల నడుమ ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ప్రత్యేకించి బస్ డిపో సమీపంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించగా, భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయ అర్చకులు విష్ణు సహస్రనామ పారాయణం, ప్రత్యేక హారతులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.పట్టణంలోని ఇతర శ్రీమహావిష్ణు ఆలయాలతో పాటు లక్ష్మీనారాయణస్వామి, సాయిబాబా, ఆంజనేయస్వామి దేవాలయాల్లో కూడా తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపవాసాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నేరాలు-దారుణాలు

లక్ష్మి గణపతి ఆలయం లో చోరీ

రామడుగు, ప్రభాతవార్త :

మండలం లోని వెదిరా గ్రామంలో గల లక్షి మ్మ గణపతి ఆలయం లో దొంగతనం జరిగింది. ఆలయ పూజారి తెలిపిన వివరాల ప్రకారం ఎప్పటిలాగే ఉదయం ఆలయానికి వచ్చేసరికి గుడి లోపల వస్తువులు చిందరగా పడియన్నాయని, పది తులాల వెండి జంధ్యాలు, రెండు పుస్తెలు,ఇత్తడి మాణిక్యాలు, ప్లేట్,రాగి శతగోపం, ఇత్తడి చెంబు, స్టీల్ హుండీ లోని 4500రూపాయల తోపాటు ఆలయం పక్కన గల వాటర్ ప్లాంట్ డిజిటల్ మీటర్, కాయిన్ బాక్స్ పగల గొట్టి అందులోని చిల్లర కూడా ఎత్తుకెళ్లారని ఆలయ పూజారి గంజి సాయిరాజ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి ,ఇంజనీర్ ఇన్ చీఫ్ భాస్కర్ రెడ్డి కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి ,ఇంజనీర్ ఇన్ చీఫ్ భాస్కర్ రెడ్డి ని కలిసి జగిత్యాల పురపాలక సంఘం పరిపాలన, అభివృద్ధి పనుల పై చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి గారిని వారి కార్యాలయం లో కలిసి జగిత్యాల మున్సిపల్ లో పరిపాలన విషయం మరియు పారిశుధ్య సిబ్బంది సంఖ్య తక్కువ ఉందని నూతన కార్మికుల నియామకం చేపట్టడానికి ,స్టాంప్స్ డ్యూటీ ఆదాయం లో 6 కోట్ల 13 లక్షల కు మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలపగా వాటికి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వాలని తెలపడం జరిగింది అని ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారు అని ఎమ్మెల్యే తెలిపారు.మున్సిపల్ భాస్కర్ రెడ్డి గారిని వారి కార్యాలయం లో కలిసి అమృత్ స్కీమ్ లో భాగంగా నీళ్ళ ట్యాంక్, వాటర్ పైప్ లైన్ లు, లో టెండర్ లు వేసిన ఇంకా పనులు మొదలు కాలేదు అని కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసి తొందరగా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలపగా వారు సానుకూలంగా స్పందించారు అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు తెలిపారు.

తొలి ఏకాదశి సందర్భంగా భజనలతో మారుమోగిన తుంగూరు గ్రామం

హరినామ సంకీర్తనతో ఆధ్యాత్మిక శోభ..

భక్తి పారవశ్యంలో గ్రామస్తులు..

బీర్పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ భజనపరుల ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన, భజన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని వీధులన్నింటిలో భజన బృందాలు ఊరేగింపుగా సాగుతూ హరే రామ... హరే కృష్ణ...నామస్మరణతో భక్తి గీతాలు ఆలపించారు. డప్పులు, చప్పట్లు, వాయిద్యాల నడుమ భక్తి పారవశ్యంతో నాట్యాలు చేస్తూ నిర్వహించిన ఈ భజన కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ సందర్భంగా భజనపరులు గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని శ్రీకృష్ణ పరమాత్మను, వాసుదేవుడిని ప్రార్థిస్తూ హరినామ సంకీర్తన నిర్వహించారు.భజనలతో గ్రామమంతా భక్తి రసంలో మునిగిపోగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన అర్చకులు మధుకుమార్ ఆచార్యులు, గ్రామ భజనపరులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అన్యాయంగా సస్పెండ్ చేసిన దళిత ఎస్సై ఎం. చిరంజీవిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు కోరుట్ల అంబేద్కర్ యువజన సంఘాల వినతి





కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దళిత అధికారి ఎం. చిరంజీవిని ఎలాంటి సమగ్ర విచారణ లేకుండానే సస్పెండ్ చేయడం అన్యాయమని కోరుట్ల నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను ఆశ్రయించారు. శనివారం కోరుట్ల కు వచ్చిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈమధ్యనే మెట్ పల్లిలో హత్యకు గురైన కర్రె సునీత కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇచ్చిందనే ప్రచారం వాస్తవానికి విరుద్ధమని పేర్కొన్నారు. సునితను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకుండా కసుల గంగారెడ్డి అడ్డుకున్నారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టకుండా, దళిత అధికారిగా పనిచేస్తున్న ఎం. చిరంజీవిపై చర్యలు తీసుకోవడం బాధాకరమన్నారు. అసలు బాధితురాలిని ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, ఎలాంటి తప్పు నిరూపితం కాకముందే ఎస్సై చిరంజీవిని సస్పెండ్ చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎస్సై పై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, బాధితురాలి కర్రె సునిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, వుయ్యాల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ జర్నలిస్టు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్ పల్లి లక్ష్మణ్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్,మాల మాదిగ కుల సంఘాల నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, శనిగారపు రాజేష్, బలిజ రాజ శేఖర్, పసులు చిన్నయ్య, మోర్తాడ్ రాజశేఖర్, సామల్ల వేణు, సత్యం, నారాయణ తదితర దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గ దేవాలయంలో గోరింటాకు కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీదుర్గా దేవాలయ ఆధ్వర్యంలో గోరింటా కు కార్యక్రమం అంగ రంగంగా జరిగింది. ఈ సంద ర్భంగా ఇండియన్ మెడికల్ అసో సియేషన్ రాష్ట్రా అధ్యక్షు రాలు డాక్టర్ స్వీటి అనూప్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ శీలం జయలక్ష్మి, పెండెం స్వాతి, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో చేతులకు గోరింటాకు పెట్టుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ డాక్టర్ రేగొండ రాజేష్ జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి డాక్టర్లుగా విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సిహెచ్ రమేష్, అంజయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు గుంటుక మహేష్, బెజ్జంకి శ్రీనివాసరావు, మంచాల జగన్, నారాయణ గౌడ్, మహేష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల నిరీక్షణకు తెర..

మన్నెగూడెం-జగిత్యాలకు ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో అందుబాటులోకి కొత్త సర్వీసులు

భీమారం, ప్రభాతవార్త: భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ ప్రజల ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ బస్సు సౌకర్యం శనివారం తొలి ఏకాదశి సందర్భంగా ప్రారంభమైంది. గ్రామం నుంచి భీమారం మండల కేంద్రం, జిల్లా కేంద్రం జగిత్యాలకు నేరుగా వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భీమారం మండల కేంద్రంగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు వెళ్లేందుకు రవాణా సమస్య మరింత తీవ్రమైంది. గతంలో కొంతకాలం మన్నెగూడెం మీదుగా జగిత్యాలకు ఆర్టీసీ బస్సులు నడిచినా, అనంతరం ఆ సేవలు నిలిచిపోయాయి. దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత గ్రామ ప్రజల విజ్ఞప్తికి స్పందించిన ప్రజాప్రతినిధుల చొరవతో మళ్లీ బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. గ్రామస్థుల తరఫున కాంగ్రెస్ పార్టీ భీమారం మండల అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, లింగంపేట సర్పంచ్ వెల్మల సుప్రియ హరీష్ రెడ్డి, తోగిటి జగన్ ఈ సమస్యను వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులతో చర్చించి జగిత్యాల డిపో పరిధిలో కొత్త బస్సు సర్వీసులను మంజూరు చేయించారు. ఈ మేరకు జగిత్యాల డిపో నుంచి మోత్కూరావుపేట వరకు మన్నెగూడెం మీదుగా రోజుకు నాలుగు ట్రిప్పులు, అలాగే జగిత్యాల నుంచి తాండ్రియాల వరకు మన్నెగూడెం మీదుగా రోజుకు రెండు ట్రిప్పులు నడిచేలా ఆర్టీసీ సర్వీసులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యను గుర్తించి వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం తర్వాత వచ్చిన ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని మండల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మన్నెగూడెం సర్పంచ్ దుంపల నివేదితా రెడ్డి, ఉప సర్పంచ్ తేలు రాజేందర్, తోగిటి జగన్, ఉమ్మడి రవి, వడ్లకొండ లక్ష్మిపతి, మహిపాల్ రెడ్డి, రాజారెడ్డి, దాసరి పరందాం, నర్సింగరావు, గంట గంగరాజం, ఎనుగంటి హరీష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వెంటనే ప్రారంభించాలి

మెట్‌పల్లి ఆర్డీవోకు ఎమ్మార్పీఎస్ వినతిపత్రం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బాధిత కర్రె సునిత కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ (ఎంఆర్పీఎస్) జగిత్యాల జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావుకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల మెట్‌పల్లి మండలం చింతలపేట గ్రామానికి చెందిన దళిత మహిళ కర్రె సునీత శాంతినగర్ కాలనీలో దారుణ హత్యకు గురైన ఘటనను ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన అనంతరం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలని, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు. అలాగే హత్య కేసులో నిందితులపై వేగవంతమైన విచారణ చేపట్టి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు దూమల గంగారం, చెట్టుపెల్లి లక్ష్మణ్, బెజ్జంకి సతీష్, బోనగిరి కిషన్, బొల్లె అనిల్, దయ్యాల అనుమంతు, ఎర్ర అరుణ్, కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కసుల పండువగా తొలి ఏకాదశి వేడుకలు

శ్రీ వేంకటేశ్వరాలయంలో

పూజలు నిర్వహించుకున్న చాగంటి కోటేశ్వరరావు

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలో అతిపురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం తొలి ఏకాదశి వేడుకలు కసుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు బీర్నంది నర్సింహాచారి శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవిరాట్, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. తొలి ఏకాదశి సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, ఫస్ట్ అడిషనల్ జగిత్యాల జిల్లా న్యాయమూర్తి సునిత రవిందర్ రెడ్డి, కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి పావని లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వరూపారాణి సత్యారావు దంపతుల ఆధ్వర్యంలో సావిత్రిదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రతకల్ప పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్ కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, చిటాల పద్మ, ఏజిటి రాజేష్ ఖన్నా, కోర్టు, పోలీస్ సిబ్బంది, భక్తులు మహిళలు పాల్గొన్నారు.



ఎల్ నినో ప్రభావాన్ని ప్రచారం చేయాలి

రైతాంగానికి పూర్తిస్థాయిలో వివరించాలి

ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎల్ నినో ప్రభావాన్ని రైతాంగానికి ప్రజలకు అర్థం అయ్యేలా ప్రచారం చేయాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, కౌన్సిలర్స్, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఎల్ నినో ప్రభావంతో తల్లడిల్లుతుంటే, ఏవిధముగా అధిగమించాలని ఆలోచించకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచిస్తున్నారు.ప్రాణహిత నది జలాలు కరువు వచ్చినపుడు వినియోగించుకేందుకు కెసిఆర్ దూరదృష్టితో రైతులు ఇబ్బంది పడకుండా మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం చేపట్టారు.కుంగిన పిల్లర్లు మరమతు చేయించడం ప్రభుత్వ కనీస బాధ్యత..రేవంత్ రెడ్డి ఎంతసేపు రాజకీయ కోణం తో కుట్ర పూరితంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విష ప్రచారం చేశారు తప్ప.. వినియోగించేందుకు ప్రయత్నం చేయలేదు. మేడిగడ్డ మరమ్మతు చేసిన తర్వాత వినియోగించుకోవాలని ఎన్ డి ఎస్ ఎ సూచించింది.రేవంత్ రెడ్డి కేసీఆర్ పట్ల ఈర్ష్య ద్వేషంతో మర్మమ త్తు చేపట్టడంలేదు.కన్నెపల్లి పుంపు హౌస్ వ93.5 మీటర్లు నిల్వ వద్ద నీటిని ఎత్తిపోయవచ్చు అని సాంకేతిక నిపుణులు, నీటి పారుదల శాఖ ఇంజినీర్లు సైతం సూచించారు.కేటీ ఆర్ బాధ్యత గల నాయకుడిగా కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శించి, ప్రభుత్వానికి సూచనలు చేస్తే, రేవంత్ రెడ్డి సానుకూలంగా తీసుకోవాల్సింది పోయి, నిరక్ష ్య్ల చేశారు.వేదిర శ్రీరామ్ కన్నెపల్లి పంపు హౌస్ నుండి నీటిని తరలించవచ్చు అని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి మినహా ప్రతి ఒక్కరు నీటినీ ఎత్తిపోయవచ్చు అని పేర్కొంటున్నారు.ఎన్ డి ఎస్ ఏ సభ్యుడు రాకేష్ తోతేజ సైతంరాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పరిస్థితి లో నీటిని వినియోగించుకోవచ్చు అని స్పష్టం చేశారు.ఎల్ నినో ఈరోజు వచ్చింది కాదు..ప్రభుత్వం అంటే ఏమిటి..దుర్భిక్ష పరిస్థితులు అధిగమించాలి ప్రణాళికలు రూపొందించి, ముంచస్తు చర్యలు చేపట్టాలి.పునాస దాటిన తర్వాత ఎవరైనా పంటలు వేస్తారా..రేవంత్ రెడ్డి మొన్నటి వరకు సన్నవడ్లు పెట్టాలి అన్నారు ఇప్పటి వరకు సగం కూడా నాట్లు వేయలేదు..సాంకేతిక ఆకాశాన్ని వినియోగించుకోవాలని చెబుతున్న రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదు..దేవుడే చెబుతున్నాడు పంప్ ఆన్ చేస్తే నీళ్ళు వస్తాయని..ఏదైనా బ్యారేజ్ నిర్మాణం చేసేటప్పుడు సహజంగా నీటిని మళ్లించేందుకు ఇసుక బస్తాలు వేసి మళ్లిస్తాం..కన్నెపల్లి దిగువన కాపర్ డాం నిర్మాణం చేసి, ఎతిపోసుకోవచ్చు..త్రాగు నీటికి కూడా కోర్ట్ ఏర్పడి హైదరాబాద్ నగరం ఖాళీ అయ్యేట్టు కనపడుతుంది. కెసిఆర్ పాలనలో 24 గంటలు నిరంతరం విద్యుత్ సరఫరా చేశారు.ప్రస్తుతం విద్యుత రాత్రి ఎప్పుడూ వస్తుందో తెలియడం లేదు.హైడ్రో పవర్ అవకాశం లేదు.థర్మల్ పవర్ స్థానిక అవసరాలకే సరిపోతుంది.నీటిని ఎత్తిపోసేమ్దుకు అవకాశమున్నప్పటికీ ఇతిపోయకుండా.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్వారెడ్డి తెచ్చిన కరవు..వరద కాల్వ ఎండిపోయి..క్రికెట్ స్టేడియం ల మారింది..నేషనల్ హై పై మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ పోలీస్ బందోబస్తు మధ్య గంట సేపు ధర్నా చేశారు.వరద కాలువలకు నీరు విడుదల చేయాలని రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తే ఈడ్చుకెళ్తారా..మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్ ఓ నీతి.. జీవన్ రెడ్డి కో నీథా..రైతుల సంక్షేమం కోసంరేవంత్ రెడ్డి కి కేసీఆర్ పై కోపం ఉంటే ఎన్నికల్లో చూసుకుందాం..రేవంత్ రెడ్డి మెస్సీ తో ఫుట్ బాల్ ఆడేందుకు వంద కోట్లు ఖర్చు చేశారు. రైతుల కోసం పది కోట్లు ఖర్చు చేయలేరా..ఎన్ డి ఎస్ ఏ రిపోర్ట్ లో మేడిగడ్డ కు సంబంధం లేకుండా కన్నెపల్లి నుండి నీటిని తరలించవద్దని నివేదికలో పేర్కొంటే చూపెట్టాలని సవాలు విసిరారు.2004 వరకు చంద్రబాబు నాయుడు కాలంలో కరువు చూసిన..చంద్రబాబు దారిలో నడిచే రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఇప్పుడు కరువు వచ్చింది.వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా లేదు..నా భూమిలో నేను సామాజిక అడవుల పెంపకం చేసేందుకు పూనుకున్న..భూములు లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేలు ఇస్తామన్నారు.ఎల్ నినో ప్రభావం ఆరు నెలల ముందు నుండి వాతావరణ నిపుణులు సూచించినప్పటికీ ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టలేదు.మంత్రిగారు ఆరు నెలలు నిద్ర పోయి.. ఇప్పుడు నిద్ర లేచి.. ఎల్ నినో ప్రభావం జీవన్ రెడ్డికి తెలియదా అంటే.. ఎల్ నినో అంటే నాకు తెలియదా.. నీకు తెలియదా.. అని ప్రశ్నించారు.నీట్ పేపర్ లీక్ పై ఉద్యమిస్తున్న వారిపై లాటి చార్జీ చేయడాన్కి నిరసనగాకేటీ ఆర్ తన బర్త్ డే సెలబ్రేషన్స్ రద్దు చేసుకొని, ధర్నా చేస్తున్నారు.కన్నెపల్లి వద్ద నీటిని ఎతిపోయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించి,పంటకు 20 వేలు ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు,దుర్గయ్య,జున్ను రాజేందర్,శీలం ప్రవీణ్,గాజుల రాజేందర్,ఓల్లెం మల్లేశం,శీలం సురేందర్,పుప్పాల అశోక్,రాదకిషన్, నక్క జీవన్,మల్లారెడ్డి, కచ్చు హరీష్,సుధాకర్, గంగారాం, మహిపాల్,ప్రదీప్ మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

శ్రావణంలో ప్లాస్టిక్‌కు స్వస్తి...

ఇస్తరాకుల వినియోగానికి శ్రీకారం

గుళ్లపేటను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

గుళ్లపేట వెల్ఫేర్ అసోసియేషన్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



శ్రావణ మాసంలో నిర్వహించే పూజలు, వ్రతాలు, అన్నదానాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానివేసి, పర్యావరణ హితమైన ఇస్తరాకులను వినియోగించాలని గుళ్లపేట వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం శుక్రవారం నిర్వహించి తీర్మానం చేశారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా గుళ్లపేట గ్రామానికి చెందిన మంచాల చిన్న గంగయ్య వద్ద నుంచి 1,000 ఇస్తరాకులను కొనుగోలు చేసి, శ్రావణ మాసంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో వాటినే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు., గత కొంతకాలంగా గుళ్లపేటను ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దే లక్ష ్యంతో వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి, పశువుల ప్రాణాలకు, భవిష్యత్ తరాల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని స్వచ్ఛందంగా తగ్గించి, సంప్రదాయ ఇస్తరాకుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుళ్లపేట వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జక్కుల తిరుపతి, దమ్మా గంగారెడ్డి, దానవేని కొమరయ్య, సంగేపు తిరుపతి తదితరులు పాల్గొని, ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణానికి ప్రతి గ్రామస్థుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తొలి ఏకాదశి వేళ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల సందడి

స్వామివారి నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గోవింద... గోవింద... శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గోవింద అనే నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తుల రద్దీతో ఆలయం ఆధ్యాత్మిక శోభ ను సంతరించుకుంది.ఆలయ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. తాగునీరు, దర్శన ఏర్పాట్లు, క్యూలైన్లు తదితర సౌకర్యాలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.కొండపై వెలసిన ఈ పవిత్ర క్షేత్రం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కళకళలాడింది. గుట్టపై నుంచి కనిపించే పచ్చని ప్రకృతి దృశ్యాలు, ఆలయ పరిసరాల ఆహ్లాదకర వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి సోయగాలను ఆస్వాదించే అవకాశం లభించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.తొలి ఏకాదశి సందర్భంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తి, భక్తజన సందోహం, ప్రకృతి అందాల సమ్మేళనంగా మారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

విద్యార్థి పోరాటానికి లొంగిన కేంద్రం

మంత్రి రాజీనామా చారిత్రాత్మక విజయం

జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్

ఆకుల స్వామి వివేక్ పటేల్

విద్యార్థి కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విద్యార్థి పోరాటానికి కేంద్రం లొంగిందని, కేంద్ర మంత్రి రాజీనామా చారిత్రాత్మక విజయం అని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ అన్నారు. నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో చోటుచేసుకున్న పేపర్ లీకేజీలు, అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత సాగించిన సుదీర్ఘ పోరాటానికి దక్కిన చారిత్రాత్మక విజయమని ఆకుల స్వామి వివేక్ పటేల్ తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి సంఘాలు చేపట్టిన నిరంతర ఆందోళనలు, యువత అలుపెరగని పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. పేపర్ లీకేజీల వెనుక ఉన్న అసలు సూత్రధారులను, మాఫియాను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, కేవలం మంత్రి రాజీనామాతోనే వ్యవహారాన్ని ముగించరాదని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీల కారణంగా పరీక్షలు రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 1 కోటి చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. జూలై 20న ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు, యువతపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులైన పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ నియామక, ప్రవేశ పరీక్షల్లో పేపర్ లీకేజీలు జరగకుండా పార్లమెంట్‌లో కఠిన చట్టం తీసుకురావడంతో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని సూచించారు.

సచ్ దేవా విద్యార్థుల ప్రతిభ

అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ వేదికపై రామగుండం విద్యార్థుల రికార్డు

10 మంది విద్యార్థులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గుర్తింపు

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ జ్ఞాన్ చంద్

గోదావరిఖని ,ప్రభాతవార్త: .....క్రీడా రంగంలో సచ్ దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అరుదైన ఘనత సాధించారు. కరాటేలో అద్భుత ప్రతిభ కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అటెంప్ట్‌లో భాగస్వాములై పాఠశాల కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు.హైదరాబాద్ గచ్చిబౌలిలో విజన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించిన అంతర్జాతీయ తైక్వాండో, మార్షల్ ఆర్ట్స్ కార్యక్రమంలో ఈ రికార్డు ప్రయత్నం జరిగింది. దేశ, విదేశాలకు చెందిన మొత్తం 2,900 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో 1,212 మంది విద్యార్థులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అటెంప్ట్‌లో విజయవంతంగా పాల్గొన్నారు.రామగుండం ఎన్‌టీపీసీ టిటిఎస్ పరిధిలోని సచ్ దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ జూనియర్ కాలేజీకి చెందిన 10 మంది విద్యార్థులు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందారు. జపాన్ షిటో ర్యూ కరాటే స్కూల్ కోచ్ కరాటే శ్రీనివాస్ శిక్షణలో ఎం. ముక్తిశ్రీ, ఎం. కార్తికేయన్, బి. మహతి, ఎన్. మితాలి, బి. శ్రీమన్, బి. శ్రీవర్షిత, రిదా సహరిష్, మహమ్మద్ రిశాన్, ఎస్. తన్వి శ్రీ, ఎస్. విక్రమ్ ఆదిత్యలు గిన్నిస్ రికార్డు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞాన్ చంద్ విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను



పెంపొందించేందుకు కృషి చేస్తున్న కోచ్ కరాటే శ్రీనివాస్ సేవలను ప్రశంసించారు. కరాటేతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందిప్రిన్సిపల్ జ్ఞాన్ చంద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు శారీరక, మానసిక వికాసం కూడా ఎంతో ముఖ్యమన్నారు. కరాటే అనేది కేవలం ఒక క్రీడ కాదని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని పెంచే జీవన విధానమని పేర్కొన్నారు.గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులు పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

కోరుట్ల ఎస్ఐ చిరంజీవి సస్పెన్షన్ ఎత్తివేయాలి

ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు దళిత కౌన్సిలర్లు, నాయకుల వినతి



మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త: కోరుట్ల సబ్ ఇన్స్ పెక్టర్ (ఎస్ఐ) చిరంజీవిపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు దళిత కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ఐ చిరంజీవిపై ఎలాంటి ఆధారాలు లేకుండా, ఏకపక్షంగా సస్పెన్షన్ వేటు వేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిష్పాక్షికంగా విధులు నిర్వహిస్తున్న దళిత అధికారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం సరికాదని ఆవేదన చెందారు. చిరంజీవి సస్పెన్షన్ విషయంపై వెంటనే జోక్యం చేసుకొని, ఆయనకు న్యాయం జరిగేలా చూసి, సస్పెన్షన్‌ను ఎత్తివేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడాలని చైర్మన్ బక్కి వెంకటయ్యను వారు కోరారు. వినతిపత్రం స్వీకరించిన ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పందిస్తూ ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకు చెందిన దళిత ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాల్గొండ రామలింగేశ్వర ఆలయ చైర్మన్‌గా చిలివేరి లక్ష్మీ రమేష్

మల్లాపూర్ ప్రభాతవార్త



త్రేతాయుగ చరిత్ర కలిగిన స్వయంభూ క్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ శ్రీ రామలింగేశ్వర దేవాలయ నూతన ధర్మకర్తల మండలి చైర్మన్‌గా చిలివేరి లక్ష్మీ రమేష్, వైస్ చైర్మన్‌గా శీలం రవి శనివారం రోజున నియమితులయ్యారు. గుట్టపై వెలసి, ప్రతి ఏటా శివరాత్రి, శ్రావణ మాస ఉత్సవాల్లో వేలాదిమంది భక్తుల పూజలందుకునే ఈ ప్రాచీన ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కట్టుబడి ఉంటుందని చైర్మన్ లక్ష్మీ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ సభ్యులు దంగురాల సంతోష్, ఇస్తారివాడ రజిత, సాల్వాపూర్ రఘు, నేరెళ్ల లక్ష్మి, ఏటకంటి నరసయ్య, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్లుల్ల లో బస్ షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ



మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: మండలంలోని వెల్లుల్ల గ్రామంలో స్వర్గీయ తొగిటి ధర్మయ్య స్మారకార్థం బస్ షెల్టర్ నిర్మాణానికి తోగిటి లక్ష్మినర్స య్య శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మయ్య కుమారులు తోగిటి లక్ష్మినర్స య్య, తోగిటి అశోక్ లు మాట్లాడుతూ..మా స్వగ్రామం వెల్లుల్ల మీద మమకారంతో నాన్న ధర్మయ్య పేరట ప్రజలకు ఉపయోగకరంగా బస్ షెల్టర్ నిర్మాణం చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీపీ తోగిటి అంజయ్య, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి,మాజీ ఎంపీపీ మారుసాయిరెడ్డి,నాయకులు జెట్టి లక్ష్మణ్, అందె మారుతి,మంతెన రాజు,నల్ల భూమేష్,మేకల శివకుమార్,చంటి కిషన్, ఏలేటి రాజేష్,జంగిటి రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో గొల్ల, కురుమల బోనాల జాతర..

కాలు కదిపిన మున్సిపల్ చైర్ పర్సన్

జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:



ఆషాడమాసం ప్రారంభమైన నాటి నుండి హుజురాబాద్ సబ్ డివిజన్ పరిదిలోని ఏడు మండలాల పరిదిలో అటు మున్సిపాలిటీలలో, ఇటు గ్రామాలలో గ్రామ దేవతల ఉత్సవాలు, బోనాలు, పట్నాలు జంతబలులతో కొలాటాలతో పుసుప కుంకుమలతో హోరెత్తుతున్నాయి. శనివారం హుజురాబాద్ పట్టణంలో గొల్ల, కురుమలు బీరన్న బోనాల పండుగ ఉత్సవానికి వందలాది కుటుంబాలు పసుపు, కుంకుమలతో ఆలంకరించిన బోనాలను పైన దీపాలు వెలిగించి ఆట, పాటలతో కోలాటాలతో బీరన్న దేవాలయాలకు బయలుదేరారు. గ్రామ దేవతల ఈ పవిత్ర కార్యక్రమానికి హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు బోనాల ఉత్సవంలో పాల్గొని గొల్ల కురుమలతో పాటు కాలు కదిపి కొలాటం ఆడారు. మహిళలతో కలిసి చైర్‌పర్సన్ సుహాసిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యేడు సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని సుఖశాంతులతో హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చైర్‌పర్సన్ సుహాసిని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమల అధ్యక్షులు మేకల తిరుపతి, కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్రమదానంతో స్వచ్ఛ కమలాపూర్

15వ వార్డులో ఘనంగా పారిశుధ్య కార్యక్రమం



కమలాపూర్: ప్రభాత వార్త."మన ఊరు మన బాధ్యత" అనే నినాదంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న "ఊరు కోసం ఒక రోజు శ్రమదానం" కార్యక్రమం 15వ వారంలోకి అడుగు పెట్టింది. శనివారం ఈ కార్యక్రమాన్ని 15వ వార్డు లో నిర్వ హించారు. కాశీంపల్లి ప్రధాన రహదారి వెంట చెత్తను తొలగించడంతో పాటు, ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ, రోడ్లు, మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ శ్రమదానంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ స్వయంగా పాల్గొని కార్యకర్తలతో కలిసి పనిచేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది మరియు కమలాపూర్ కలాం యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ "స్వచ్ఛ కమలాపూర్ మన కల. ఆ కలను నిజం చేయడానికి గత 14 వారాలుగా ప్రతి శనివారం శ్రమదానం చేస్తున్నాం. పారిశుధ్యం పాటించడంతో పాటు పచ్చదనం పెంచడం మన ప్రధాన లక్ష్యం. పాలకమండలి సభ్యుల సహకారం, విద్యావంతులు, మేధావులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, రైతు, కార్మిక సంఘాల నుంచి వస్తున్న మద్దతు మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. ఊరు పూర్తిగా బాగుపడే వరకు ఇదే స్ఫూర్తితో అందరం కలిసి పనిచేద్దాం" అని పిలుపునిచ్చారు.గ్రామస్తుల భాగస్వామ్యంతోనే ఊరు అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ వారానికి ఒక్క గంట సమయం కేటాయించి స్వచ్ఛతలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య, ఎండవెల్లి మల్లారెడ్డి, గంధసిరి అనీల్, హెడ్ కానిస్టేబుల్ మార్క వెంకటేశ్వర్లు, నాయకులు మార్క అశోక్, పిల్లి సతీష్, గంధసిరి బిక్షపతి, షేక్ ఖాసీం, మోటం సంపత్, ఒస్కుల రత్నం మరియు కలాం యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.చివరగా శుభ్రం చేసిన ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు.

మెట్‌పల్లి వార్త

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం దేశంలోని విద్యావేత్తలు, విద్యార్థి లోకం సాధించిన ఘన విజయమని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని ఆరోపించారు. దేశంలో వరుసగా జరుగుతున్న పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవకలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ, వివిధ విద్యార్థి సంఘాలు చేపట్టిన పోరాటాల ఫలితంగానే కేంద్ర మంత్రి తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా, పారదర్శకమైన రీతిలో పోటీ పరీక్షలను నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

: ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన కంటింజెన్సీ ప్లాన్‌లోని సూచనలను రైతులు తప్పనిసరిగా పాటించాలని మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ శనివారం పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ విడుదల చేసిన అవగాహన వీడియోలో పొందుపరిచిన సూచనలను రైతు సోదరులు తప్పకుండా అనుసరించాలని ఆయన కోరారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల నిర్వహణ చేపట్టడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విధంగా వ్యవసాయ పనులు చేపట్టి, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని రైతులకు కూన గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ కు ఘన సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను శనివారం మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలుముల శ్రీనివాసరావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాసేవలో అందిస్తున్న సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, బత్తుల భరత్ తో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొని బక్కి వెంకటయ్యకు అభినందనలు తెలియజేశారు.



345 అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడుతుందని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి తెలిపారు. అనుమానిక వ్యక్తులు కాలనీలలో కనపడితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలన్నారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు శనివారం సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొక్కుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను (సస్పెక్ట్స్) తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి ఉపాధి చేస్తున్నారు, ఎక్కడ నివాసం ఉంటున్నారు,అనే వివరాలను సేకరించి , చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం కల్పించడం , అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు . ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా




అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు . భద్రతా పరమైన అంశాల్లో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు .గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు నాగరాజు, గణేష్, రంజిత్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

నామాపూర్‌లో అటవీ భూముల ఆక్రమణ, గుట్టల ధ్వంసంపై తీవ్ర నిరసన

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ శివారులోని గూడూరు పల్లగుట్ట ప్రాంతంలో సర్వే నెంబర్ 410 పరిధిలోని కోట్లాది రూపాయల విలువైన సుమారు 40 ఎకరాల అటవీ భూమిని బడా బాబులు ఆక్రమించుకున్నారని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని స్థానికులు మరియు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ భూములను ఆక్రమించిన కొందరు వ్యక్తులు తమ సొంత భూములుగా భావించి ఫామ్‌హౌస్‌లు నిర్మించుకోవడంతోపాటు చుట్టూ కంచెలు వేసుకున్నారు. అంతేకాకుండా, జేసీబీల సహాయంతో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రక్షణగా ఉన్న గుట్టలను, పర్యావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి పగటిపూటే అడవిని ధ్వంసం చేస్తున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారుపేద ప్రజలు కనీసం ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకుంటే చట్టాల పేరుతో వారిని ఖాళీ చేయిస్తున్న ప్రభుత్వం.. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ, అటవీ భూములను కబ్జా చేసి గుట్టలను నేలమట్టం చేస్తున్న బడా బాబులపై మాత్రం ఎందుకు చర్యలు



తీసుకోవడం లేదని ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో నిలదీశారు.ఈ అక్రమ తవ్వకాలను, భూ కబ్జాను తక్షణమే అడ్డుకోవాలని, గుట్టలను పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ బాధ్యులు సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం (మెమోరాండం) సమర్పించారు.40 ఎకరాల భూమిని ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాల్టా చట్టానికి వ్యతిరేకంగా జేసీబీలతో తవ్వకాలు జరిపిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సోమ నాగరాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

సిరిసిల్ల వార్త

సర్ లో మీఓటును నమోదు చేసుకోకపోతే ఓటు పోయినట్టే

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ఎన్నికల ఆదేశాల మేరకుసర్ ప్రక్రియలో భాగంగా ముస్తాబాద్ మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లందరు తమ ఓటు హక్కును ఓటరు జాబితాలో నమోదు చేసుకోకపోతే మీఓటు హక్కు కోల్పోయినట్టేనని ముస్తాబాద్ మండల తహశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఫారూఖ్ అన్నారు.ఎన్నికల నిబంధనల ప్రకారం వచ్చే నెల 3 తేది వరకు చివరి తేదీగా ప్రకటించారు.3 వ తేదీలోపు మీ ఓటుహక్కును సర్ జాబితాలో నమోదు చేసుకొనట్లయితే ఇక మీ ఓటు హక్కును కొల్పోయినట్టేనని మండల తహశీల్దార్ తెలిపారు.ఇప్పటివరకు మండలములోని ఆయా గ్రామాల్లో సర్ లో 80 శాతం మంది తమ ఓటు హక్కును జాబితాలో నమోదు చేసుకున్నారని తెలిపారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గాంధీనగర్ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని ప్రత్యేక అలంకరణలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. పలు ఆలయాలలో తొలి ఏకాదశి వేడుకలను నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి

శాఖాపరమైన చర్యలు

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: విధిలలో నిరక్ష్యంగా వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ మైదానంలో శనివారం జిల్లా ఆర్మూడ్ రిజర్వ్ ,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్ కి జిల్లా ఎస్పీ హాజరై గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్డ్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు కనీసం అరగంట నడక చేయడం, బయట ఆహారాన్ని వీలైనంత వరకు నివారించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు . క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు.విధులలో నిరక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని,సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేవచ్చాన్నారు. ఈపరేడ్ లో అదనపు ఎస్పీ చంద్రయ్య ,ఆర్.ఐ లు మధుకర్ సురేష్ , రమేష్ , ఆర్.ఎస్.ఐ లు రాజు,శ్రవణ్ యాదవ్, దిలీప్, సాయి కిరణ్, ఆర్మూడ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది,హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాల్లో తొలి ఏకాదశి పర్వదినాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామునే స్త్రీ,పురుషులు స్నానమాచరించి దేవాలయాలు,ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుటుంబ సభ్యులతో కలిసి పిండి వంటలు తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు.అనంతరం ప్రసాదాలను పంచుకొని ఆనందంగా గడిపారు.పర్వదినం సందర్భంగా మహిళలు తొలి ఏకాదశి విశిష్టత,ఆధ్యాత్మిక ప్రాధాన్యంపై చర్చించుకున్నారు.పలువురు భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో ఆరాధించారు.గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.చిన్నారులు,యువత కూడా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ కుటుంబ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.తొలి ఏకాదశి వేడుకలు మండలవ్యాప్తంగా భక్తిపూర్వకంగా,ఉత్సాహంగా కొనసాగాయి.

విద్యార్థుల నిరసన, విద్యాశాఖ మంత్రి రాజీనామా

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మూస్తాబాద్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు తెలిపిన మద్దతు ప్రకారం కేంద్ర విద్యశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా కొమ్మెట రాజు మాట్లాడుతూ మేము రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన మద్దతు ప్రకారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.విద్యార్థులకు జరిగిన అన్యాయానికి ప్రతిఫలంగా సరైన న్యాయం జరిగిందని కొమ్మెట రాజు అన్నారు.

మృతురాలి దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఓబులాపురం గ్రామంలో గాలిపెల్లి పోచమ్మ శనివారం అనారోగ్యంతో మరణించగా మృతురాలి దహన సంస్కారాలకు గ్రామ సర్పంచ్ వికృతి స్నేహ భర్త లక్ష్మారెడ్డి 5 వేల ఆర్థిక సాయం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరె కొమురయ్య,మాజీ ఉపసర్పంచ్ గుండేటి ప్రశాంత్,వార్డు సభ్యుడు సురేష్,అలవాల రాజేశం,పండుగ రాజిరెడ్డి,ఏనుగుల రాజు,శేఖర్,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా బియ్యం పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని నర్సక్కపేట గ్రామ సర్పంచ్ బెంద్రం శంకరవ్వ నిరుపేద కుటుంబాలకు శనివారం ఉచితంగా బియ్యం అందించారు.ఒక్కొక్కరికి 10 కేజీల బియ్యం అందజేశారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నిరు పేదలకు ప్రతీ ఒక్కరికీ ప్రతి నెల 10 కిలోల బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం తిరుపతి గౌడ్,అన్నాడి ఎల్లారెడ్డి,బెంద్రం ప్రభాకర్ రెడ్డి,అన్నాడి రాజా రెడ్డి,రాగటి స్వామి,దూది శ్రీనివాస్,ఉప్పులేటి ప్రశాంత్,జోగు శంకర్, కొట్టెపెల్లి చందు పాల్గొన్నారు.

భూసేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జాతీయ రహదారి ఎన్‌హెచ్563 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.పూడూర్ (31), నమిలికొండ (17), జగిత్యాల (10), చల్ గల్ (09), రాజరం (19), నూకపల్లి (17), పోతారం (13), ముత్యంపేట (46) గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 162 మంది అవార్డుదారుల కేసులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.అలాగే, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు, రికార్డులు, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి



నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ జీ సెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, న్యాయవాదులు, భూసేకరణ బాధిత రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో ఆయిల్ పామ్,ఎల్ నినోపై రైతులకు అవగాహన సదస్సు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

రైతులు సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు వైపు మ ళ్లడం ద్వారా దీర్ఘకాలికంగా స్థిరమైన అధిక లాభాలను పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఐలయ్య పేర్కొన్నారు.జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో సర్పంచ్ నల్ల కవితస్వామి రెడ్డి ఆధ్వర్యంలో,జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ సౌజన్యంతో శనివారం ఆయిల్ పామ్ సాగు,ప్రభుత్వ పథకాలు,ఎల్ నినో వాతావరణ మార్పులపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యాన అధికారి మాట్లాడుతూ,ఆయిల్ పామ్ నాటిన నాలుగేళ్ల నుంచే దిగుబడి ప్రారంభమై,తక్కువ పెట్టుబడి శ్రమతో నమ్మకమైన ఆదాయాన్ని ఇస్తుందని తెలిపారు.నీటి కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పై కేటగిరీల వారీగా 70 శాతం నుండి 90 శాతం వరకు భారీ రాయితీలు అందిస్తోందని వివరించారు.మొదటి కొన్ని సంవత్సరాల పాటు అంతర పంటల సాగుకు,తోటల నిర్వహణకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎల్ నినో ప్రభావంతో వర్షపాతంలో వచ్చే మార్పులను తట్టుకోవడానికి తోటల్లో మల్చింగ్ పద్ధతులు పాటించాలని, శాస్త్రీయ నీటి యాజమాన్య పద్ధతుల



ద్వారా పంటను సంరక్షి ంచుకోవచ్చని సూచించారు. రైతులు పండించిన గెలల కొనుగోలుకు కంపెనీలతో బైబ్యాక్ ఒప్పందాలు ఉంటాయని, దీనివల్ల విక్రయాల సమస్య ఉండదని భరోసా ఇచ్చారు.సర్పంచ్ నల్ల కవిత మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సు ప్రేరణతో గ్రామానికి చెందిన రైతు క్యాతం గంగారెడ్డి తన 7 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు వచ్చి దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ ఏ.అనిల్ కుమార్,గ్రామ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,రైతులు క్యాతం గంగారెడ్డి,యాదగిరి పవన్ రావు,గ్రామ కమిటీ అధ్యక్షులు,పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

గ్యాస్ట్రో సమస్యలపై నిరక్ష్యం చేయవద్దు

ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్ష

సీజనల్ వ్యాధులు, సెల్యూలైటిస్‌పై అప్రమత్తంగా ఉండాలి

మెడికవర్ వైద్యులు దిలీఫ్ రెడ్డి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త

జీర్ణకోశ సంబంధిత వ్యాధులు, కాలేయం, ప్యాంక్రియాస్ సమస్యలు, సెల్యూలైటిస్‌తో పాటు వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల విషయంలో ప్రజలు నిరక్ష ్యం చేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు సూచించారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో నిపుణుడు డాక్టర్ దిలీప్ రెడ్డి, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, అనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ వినయ్ పాల్గొని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభం కాగానే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, గ్యాస్ట్రో ఇన్‌ఫెక్షన్లు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించకుండా స్వయంగా మందులు వాడటం లేదా మెడికల్ షాపుల్లో మాత్రలు కొనుగోలు చేసి వాడటం ప్రమాదకరమని పేర్కొన్నారుగ్యాస్ట్రో సమస్యల్లో చిన్న పేగు, పెద్ద పేగు, కాలేయం (లివర్), ప్యాంక్రియాస్‌కు సంబంధించిన వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేసే అవకాశం ఉందన్నారు. మద్యపానం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఆధునిక జీవనశైలి కారణంగా జీర్ణకోశ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు.పొట్ట పైభాగంలో తీవ్రమైన నొప్పి వచ్చి వెన్ను వైపు వ్యాపిస్తే దానిని ప్యాంక్రియాటైటిస్‌గా అనుమానించాలని, వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే కాలేయంలో ఏర్పడే లివర్ సిస్టులు స్కానింగ్ ద్వారా గుర్తించి మందులు లేదా అవసరమైతే చిన్న శస్త్రచికిత్స ద్వారా శాశ్వతంగా తొలగించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, చంద్రశేఖర్, సాయితేజ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్ నినో ఎఫెక్ట్....

రైతులకు శాస్త్రవేత్తల కీలక సూచనలు..

కొడిమ్యాల మండలంలో క్షేత్రస్థాయి పర్యటన

ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపో వడంతో రైతులు పరిస్థి తులకు అను గుణంగా పంటల ఎంపిక, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని



తెలం గాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. విజయ్ భాస్కర్ సూచించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని డబ్బు తిమ్మాయిపల్లి, నాచుపల్లి గ్రామాల్లో వరి నర్సరీ, పత్తి, పసుపు, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించిన అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. వరి నాట్లు వేసే సమయంలో పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేయడం వల్ల నిర్వహణ సులభమవుతుందని, ముదిరిన నారు మొక్కల పైభాగాన్ని కత్తిరించి నాటడం ద్వారా కొత్త చిగుళ్లు బాగా రావడంతో పాటు చీడపీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. పత్తి పంటలో ప్రస్తుత రసం పీల్చే పురుగుల ప్రభావం కనిపిస్తోందని, వాటి నివారణకు ఏసిఫేట్ 1.5 గ్రాములు లేదా క్లోరోపైరిఫాస్ 2 మిల్లీలీటర్లు, వేపనూనె 5 మిల్లీలీటర్లను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయడంతో పాటు, ఎకరానికి ఎనిమిది ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేస్తే పురుగుల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని వివరించారు. ఎల్ నినో ప్రభావం కొనసాగుతూ వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు సంప్రదాయ పంటలతో పాటు నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్, కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపడితే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత, మాజీ ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి, నర్సయ్య, అమర్‌నాథ్ రెడ్డి, రవి, శ్రీనివాస్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



జగిత్యాలలో ఘనంగా

తొలి ఏకాదశి వేడుకలు

పలు ఆలయాల్లో బారులు తీరిన జనం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలోనిపలు ఆలయాల్లో శనివారంతొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకుని విశేష పూజలు నిర్వహించారు.జగిత్యాల శ్రీ గుట్ట రాజేశ్వస్వామి ఆలయ సమీపంలోనెలకొన్న శ్రీ లక్ష్మీ గోదాదేవిసహిత వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, భజన, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. ఆలయ పక్షాన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులుయాంసాని మహేష్, పడకండి శ్రీనివాస్, సురేష్, శ్రీకాంత్, భూమయ్య, రాజుపాల్గొన్నారు.

ఆందోళనలో పోరండ్ల గ్రామస్తులు

-విష జ్వరాలతో ఒకే తరగతికి ఇద్దరు చెందిన చిన్నారులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో విషజ్వరాలు ప్రబలి రెండు రోజుల వ్యవధిలో ఒకే తరగతికి చెందిన హరిస్మిత 6,వరుణ్ తేజ 6 అనే ఇద్దరు చిన్నారులు మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.పక్కపక్కనే నివాస



ముంటున్న ఈ విద్యార్థుల మరణ వార్తతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. చిన్నారుల మృతికి విషజ్వరాలే కారణమని వైద్యుల ప్రాథమిక పరిశీలనలో తేలగా, గ్రామంలో మరో 20 మంది వరకు జ్వరాలతో బాధపడుతున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ,వైద్యారోగ్య శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.జిల్లా పంచాయతీ అధికారి మధుసూదన్ పోరండ్ల గ్రామాన్ని సందర్శించి,అక్కడ నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని,సానిటేషన్ పనులను పరిశీలించారు.వ్యాధులు మరింత వ్యాపించకుండా పరిసరా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవిబాబు,స్థానిక సర్పంచ్,ఉప సర్పంచ్,కార్యదర్శి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.మరోకవైపు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.సుజాత గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు.ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఆమె,పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.గ్రామంలో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించడంతో పాటు ఖిఖైదేడ్రై దేఖి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి దోమల వ్యాప్తిని అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు.జ్వరం లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి చికిత్స పొందాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రజనీ ఫెర్టిలిటీ సెంటర్‌లో వరల్డ్ ఐవీఎఫ్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ రజనీ ఫెర్టిలిటీ సెంటర్‌లో వరల్డ్ ఐవీఎఫ్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా సుమారు ముప్పై లక్షల విలువైన అత్యాధునిక సెమన్ అనలైజర్ పరికరాన్ని రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డా. బంగారి స్వామి ప్రారంభించారు. ఇలాంటి పరికరం తెలంగాణ రాష్ట్రంలో కేవలం



రెండు మాత్రమే ఉన్నాయని, వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలకు తాము ఎప్పుడూ ముందుంటామని ఆయన తెలిపారు. పిల్లలు కాని దంపతుల సందేహాల నివృత్తి కోసం, సెకండ్ ఒపీనియన్ కొరకు ప్రతి నెల మొదటి శుక్రవారం ముప్పై మంది దంపతులకు ఉచితంగా పరీక్షి ంచి వారి రిపోర్ట్స్ ఆధారంగా సలహాలు అందిస్తామని సీనియర్ ఇన్ఫర్టిలిటీ స్పెషలిస్ట్ డా. బంగారి రజనీ ప్రియదర్శిని ప్రకటించారు. ఖిహాప్‌ఖి పేరుతో నిర్వహించనున్న ఈ మహోన్నత కార్యక్రమాన్ని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే నేటి నుంచి జూలై 31 వరకు ఐదు వేల రూపాయల విలువగల త్రీడీ అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఏఎంహెచ్ పరీక్ష మరియు సెమెన్ అనాలసిస్ పరీక్షలను కేవలం పదిహేను వందల రూపాయలకే అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్య నిపుణులు డా. సుమ చంద్రిక, డా. భవ్య రెడ్డి, ఎంబ్రియలజిస్ట్ డా. రాజేందర్, జనరల్ ఫిజీషియన్లు డా. నిఖిల్ లక్ష్ మణ్, డా. వినాయక్ గౌరిశెట్టి, సీనియర్ ఛాతీ వైద్య నిపుణులు డా. రవీంద్రా చారి, సీనియర్ కార్డియో థొరాసిక్ సర్జన్ డా. రాజేంద్ర ప్రసాద్, వైద్యులు డా. సుమ, డా. సాయిశ్రీ, డా. సంధ్య, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, బయో మెడికల్ ఇంజనీర్ రతన్ కొదాటి, నాగుల ప్రఫుల్, అడ్మిన్ సిబ్బంది స్నేహా బోయిని, రమ, నీరజలతో పాటు ఆసుపత్రి సిబ్బంది, సుమారు 150 మంది పేషెంట్లు పాల్గొన్నారు.

పారమితలో కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు అధ్యక్షత వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కల్నల్ ఎ.కె. జయంత, సుబేదార్ మేజర్ జాంగ్‌బజ్ ఖాన్, సుబేదార్ విజయ్ కుమార్, హవల్దార్ ప్రతాప్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కార్గిల్ యుద్ధ అమరవీరులకు నివాళులర్పించి, సైనిక అధికారులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కల్నల్ ఎ.కె. జయంత, చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందాలని, నిబద్ధతతో చదివి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫెర్టీ9లో ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్‌లో ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవ వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిళ్లె మాట్లాడుతూ, జీవనశైలి మార్పులు, ఒత్తిడి, ఆలస్య వివాహాల కారణంగా సంతానోత్పత్తి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. సరైన సమయంలో



నిపుణులను సంప్రదిస్తే ఆధునిక చికిత్సలతో విజయావకాశాలు మెరుగుపడతాయన్నారు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు 1.8కి పడిపోయినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దంపతులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఫెర్టీ9 అన్ని కేంద్రాల్లో నీడిల్‌ఫ్రీ ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఇంజెక్షన్ల నొప్పి,ఆందోళనను తగ్గించవచ్చని వెల్లడించారు. ఐవీఎఫ్ విజయశాతాన్ని పెంచడానికి, ఇంప్లాంటేషన్ వైఫల్యాలను తగ్గించడానికి కృత్రిమ మేధస్సు ఆధారిత పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గర్భస్రావాల నివారణకు ప్రత్యేక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో మొత్తం 11 కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్న ఫెర్టీ9, అత్యాధునిక సాంకేతికతతో వేలాది మంది దంపతుల తల్లిదండ్రులయ్యే కలను సాకారం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్కంఠభరితంగా సీబీఎస్ఈ క్లస్టర్ 7 ఖోఖో పోటీలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో జరుగుతున్న సీబీఎస్ఈ క్లస్టర్ 7 ఖోఖో పోటీలు రెండో రోజు ఉత్కంఠగా కొనసాగాయి. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి



మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఒత్తిడి నుండి ఉపశమనం లభించడంతో పాటు పనిపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం పలు జట్లను పరిచయం చేసుకొని, శుభాకాంక్షలు తెలిపి పోటీలను ప్రారంభించారు. ప్రతి మ్యాచ్‌లోనూ విద్యార్థులు అద్భుతమైన స్ఫూర్తిని ప్రదర్శించారని ఆయన కొనియాడారు.అండర్ 14,17,19 మ్యాచ్‌ల విజేతలను ఆయన అభినందించారు...కార్యక్రమంలో తెలంగాణ ఖోఖో అసోసియేషన్ రిఫరీస్ బోర్డు కన్వీనర్ (కరీంనగర్) వి.సూర్య ప్రకాష్, అంతర్జాతీయ రిఫరీ రవీందర్, ఖోఖో అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, టీమ్ మేనేజర్లు, కోచ్‌లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన శాతవాహన బోధనేతర సంఘం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

శాతవాహన యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ (రెగ్యులర్) నూతన అసోసియేషన్ సభ్యులు, కరీంనగర్ టిఎన్జిఒ భవన్ లో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ కలిసి ఏకతాటిగా నిలబడి సమస్యలపై పోరాటం చేస్తూ న్యాయబద్ధమైన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వై.కిషోర్, అధ్యక్షుడు ఆర్.భీమయ్య, జనరల్ సెక్రటరీ టి.రాజేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్.నర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రమేష్, జాయింట్ సెక్రటరీ ఆర్.సాయి, పబ్లిక్ సెక్రటరీ కే.శ్రీకాంత్, ట్రేజరర్ ఎస్.సంతోష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎ.యోజన, ఎండి.ఖాజానూరుద్దీన్, ఎండి.ఫసియుద్దిన్, జి.లచయ్య,పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

చెరిగిపోని స్నేహం... వీడని బంధం...

అకాల మరణం చెందిన క్లాస్‌మేట్ కుటుంబానికి

అండగా 2009 పదవ తరగతి స్నేహితులు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన కనుక రమేష్ ఇటీవలే తీవ్ర అనారోగ్య సమస్యలతో అకాల మరణం చెందారు. రమేష్ కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబం కావడం, ఆయనకు ముగ్గురు చిన్న పిల్లలు ఉండటంతో ఆ కుటుంబం ఒక్కసారిగా దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఆసరా లేక అల్లాడుతున్న ఆ నిరుపేద కుటుంబ పరిస్థితి తెలుసుకొని, రమేష్ చిన్ననాటి స్నేహితులు 2009 పదవ తరగతి బ్యాచ్‌మేట్స్ కలచివేతకు గురయ్యారు. కలకాలం వీడిపోనిది చిన్ననాటి సోబతు అని కొలువాయి గ్రామానికి చెందిన 2009 పదవ తరగతి పూర్వ విద్యార్థులు నిరూపించారు. బడి ఈడులో ఒకే తరగతి గదిలో అక్షరాలు నేర్చి, కలిసి ఆడుకాని పాడిన మిత్రుడికి కష్టం వస్తే... తామంతా ఒకే కుటుంబంగా నిలబడి అరుదైన మిత్రధర్మాన్ని, ఐక్యతను చాటుకున్నారుస్నేహమే ప్రాణంగా... ఐక్యతే బలముగా కష్టాల్లో ఉన్నప్పుడు కంటిపాపలా కాపాడేదే నిజమైన స్నేహం అని నిరూపిస్తూ తండ్రిని కోల్పోయిన ఆ చిన్న పిల్లల భవిష్యత్తును, మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవాలని 2009 పదవ తరగతి సోబతులంతా ఒక్కటయ్యారు. తమ మిత్రబంధం కేవలం పాఠశాల రోజులకే పరిమితం కాదని, కష్టకాలంలోనూ తోబుట్టువుల్లా నిలబడతామని నిరూపించారు. అందరూ కలసికట్టుగా తమ వంతు సాయంగా 30 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు, ఆ కుటుంబానికి కొన్ని నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి మిత్రులు భావోద్వేగంతో మాట్లాడుతూ మాతో కలిసి చదువుకుని, నవ్వుతూ తిరిగిన ప్రాణస్నేహితుడు రమేష్ ఇంత చిన్న వయస్సులోనే మమ్మల్ని విడిచివెళ్లడం తీవ్రంగా కలిచివేసింది. రమేష్ లేని లోటును మేము పూడ్చలేకపోవచ్చు... కానీ, ఆయన ముగ్గురు పిల్లల భవిష్యత్తుకు, ఆ కుటుంబ సంక్షేమానికి మిత్రులమంతా ఎల్లవేళలా అండగా ఉంటాం" అని ఐక్యంగా చాటిచెప్పారు.చిన్ననాటి మిత్రుడిపై ఉన్న ప్రేమతో, బాధ్యతాయుతంగా స్పందించి కొండంత అండగా నిలిచిన 2009 పదవ తరగతి బ్యాచ్ మిత్రుల ఉదారతను, వారి చెరిగిపోని స్నేహ బంధాన్ని గ్రామస్తులు, స్థానికులు ప్రశంసలతో ముంచెత్తారు.



హుజూరాబాద్ డివిజన్‌లో అత్యంత భక్తిశ్రద్ధలతో తొలి ఏకదశి పూజలు

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు..





జమ్మికుంట ప్రూజురాబాద్ , ప్రభాతవార్త: ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో శనివారం తెలుగు ప్రజల తొలి పర్వదినం తొలి ఏకదశి (శయన ఏకదశి) సందర్భంగా డివిజన్ పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలా పూర్, వీణవంక, ఇల్లందకుంట మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో విష్ణు సంబందమైన దేవాలయాలలో ప్రజలు, అత్యంత భక్తిశ్రద్ధలతో తెల్లవారుజామున 4గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తకోటితో ఆలయాలు కిటకిటలాడాయి. ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ఆలయం, జమ్మికుంట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, రామాలయం, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, చెల్పూర్ గ్రామంలోని లక్ష్మి నర్సింహా స్వామి ఆలయం, సీతరామచంద్రస్వామి ఆలయం, కమలాపూర్ మండల కేంద్రంలోని సీతరామచంద్రస్వామి ఆలయం, హుజురాబాద్ పట్టణంలోని కెసి క్యాంపులో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, సింగాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర్ స్వామి ఆలయం, వీణవంక మండలంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, మామిడాలపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, వావిలాల గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంతో పాటు అనేక విష్ణు సంబంధ ఆలయంలో శ్రీ మహావిష్ణువుకు సప్తవర్ణాల పుష్పాలతో తులసిదళాలతో ప్రత్యేక పూజలు సుప్రభాతసేవతో ప్రారంభమై, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలలో దేవతమూర్తులకు దివ్యమైన రీతిలో ప్రత్యేక అలంకరణలు నిర్వహించి, శాస్రోక్తంగా పూజలు నిర్వహించారు. డింగరి వంశీధర చార్యులు, శేషం వంశీధరచార్యులు పలువురు పూజరులు పూజలు నిర్వహించగా, జమ్మికుంటపట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డింగరి హరికృష్ణమాచార్యులు, కసువోజ్జల వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి ఆలయాన్ని ఏకదశి పర్వదినం సందర్భంగా సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. గత 18 సంవత్సరాలలో ఎన్నడులేని విధంగా వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు వేల సంఖ్యలో హాజరుకావడం విశేషం. అశేషంగా తరలివచ్చిన భక్తులకు గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించి, బ్రాహ్మణులు తీర్థప్రసాదాలు అందజేసారు. ఎక్కడ చూసిన ఆలయాలలో గోవింద నామస్మరణతో మారు మ్రోగిపోయాయి. గతంలో ఎన్నడు లేని విధంగా ఎక్కడ చూసిన భక్తులు అశేషంగా తొలి ఏకదశి పూజల్లో పాల్గొనడం విశేషం.

హుజూరాబాద్ వార్త

దాడి కేసు లో నిందితులకు కోర్టు 6 నెలల శిక్ష విధింపు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము వల్భాపూర్ గ్రామానికి చెందిన ఎటిపు మహేష్ పై భూతగా ద విషయం లో 2/7/2014 లో అదే గ్రామానికి చెందిన వీరబోయిన రాజయ్య,వీరబోయిన ఐలయ్య,బావు కుమార స్వామి, వీరబోయిన ఐలయ్య లు దాడి చేసిన కేసు నమోదై ,కేసు కొనసాగుతుండగా ఈ నెల 24 హుజురాబాద్ కోర్టు తీర్పు ఇస్తూ పై నలుగురు ముద్దాయిలకు ఆరు నెలల శిక్ష తో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై ఆవుల తిరుపతి శనివారం తెలిపారు.మండలములోని ప్రజలు క్షణికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకొని ,తప్పులకు పాల్పడ కూడదని ఆయన వివరించారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో సింగిల్ విండో అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ పూర్తి

ఆగష్టు 3 తర్వాతే.. ప్రకటనే తర్వాయి..?

ఈ నెల 27న హైకోర్టులో హియరింగ్..

జమ్మికుంట ప్రహుజురాబాద్, ప్రభాతవార్త: సృష్టిలో మూడు కోట్ల జీవరాసులలో మానవజీవితం మహోన్నతమైనది. అందులో రాజకీయ రంగంలో అడుగు వేసిన వ్యక్తులు బయట పడడం అంత ఆషామాషీ కాదు. మనిషి అంటేనే అశాజీవి.. కూడు, వస్త్రం, గూడు ఈ మూడు ఉంటే సరిపడే రోజులు కావు.. లక్షల కోట్ల ఆస్తులు ఉన్న ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కులు బలంగా ఉండడంతో గ్రామపంచాయితీ వార్డు మెంబర్ మొదలుకుని భారత ప్రధాని, రాష్ట్రపతి వరకు అనేక హోదాలలో రాజకీయ (పొలిటికల్ పవర్ కోసం) నిత్యం పరితపించే వారు నేటి సమకాలిన రాజకీయాలలో కొకొల్లలు. అంటే అతిశయోక్తి కాదు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజక వర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో 11 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు పనిచేస్తు ఉన్నాయి. గత ప్రభుత్వంలో సహకార సంఘాలలో రైతుల ఓట్ల ద్వారా గెలుపొందిన పాలకవర్గాలు మొన్నటి వరకు కొనసాగి తిరిగి న్యాయస్థానం జోక్యంతో యధావిధిగా పాత పాలకవర్గాలు పనిచేస్తున్నాయి. రెండు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసింది. ఇక గ్రామస్థాయిలో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు మిగిలి ఉండడంతో కొంత కాలంగా ఎదురుచూసిన అనేక రాజకీయ పార్టీల నేతలు ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియకు ముందుకు రాకపోవడంతో, అధికార పార్టీకి చెందిన నేతలు దృష్టి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలపై పడింది. దీనితో ఆగమేఘాలపై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక సహకార సంఘాలను నామినేటేడ్ పద్ధతిలో భర్తిచేయడానికి క్యాబినేట్‌లో తీర్మాణం చేసి రాష్ట్ర గవర్నర్ అమోదానికి పంపింది. ఇంతలో కరీంనగర్, వరంగల్ పాత జిల్లాల పరిధిలోని ఉత్సాహవంతులైన అధికార పార్టీ నేతలు 14 సింగిల్ విండోలకు అధ్యక్షులతో పాటు పాలకవర్గాలను నియామకం చేసింది. ఆ వెనువెంటనే బిఆర్ఎస్, బిజెపి ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నేతలు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీనితో సహకార సంఘాల పాలకవర్గాలను నామినేటేడ్ పద్ధతిలో నియామకం చేసే ప్రక్రియలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.



హుజురాబాద్‌లో..
11సంఘాల ఎంపిక ప్రక్రియ పూర్తి..

హోల్డ్‌లో పెట్టిన అధినేత

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆద్వర్యంలో సర్ ఓటర్ నమోదు ప్రక్రియ ముమ్మరంగా జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాలకు చెందిన అధినేతలు రాష్ట్ర రాజధానికి రాకుండా ముఖ్యంగా గాంధీభవన్ గద్దెలు ఎక్కకుండా విజయవంతం చేయాలని రాష్ట్ర అధిష్టానం ఆదేశించడంతో 119 నియోజకవర్గాలలో సర్ ప్రక్రియ ఆగమేఘాలపై పూర్తి కావస్తుంది. అందులో భాగంగానే హుజురాబాద్ నియోజకవర్గంలో సర్ ప్రక్రియ దాదాపుగా పూర్తి కావచ్చింది. గడిచిన నెలరోజుల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధేశాల మేరకు కట్టుబడి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, జిల్లా మంత్రుల సహకారంతో 11 సహకార సంఘాల పాలకవర్గాల ప్రక్రియ పూర్తి చేసి హోల్డ్‌లో పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం..? హుజురాబాద్ సహకార సంఘంలో 3805 మంది రైతులు సభ్యత్వం పొంది ఉండగా, తుమ్మనపల్లి సింగిల్‌విండోలో 2062 రైతులు ఉన్నారు. జూపాక సహకార సంఘంలో 2840 మంది రైతులు ఉండగా, ఇల్లందకుంట వ్యవసాయ సహకార సంఘంలో 4661 మంది రైతులు ఉన్నారు. మల్యాల సహకార సంఘంలో 2109 మంది రైతులు ఉండగా, బోగంపాడు సింగిల్ విండోలో 1214 మంది ఉండగా, జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘంలో 1764మంది ఉన్నారు. తనుగుల సహకార సంఘం 1460మంది రైతులు ఉండగా, ధర్మారం సహకారం సంఘంలో 1209మంది రైతులు ఉండగా, కమలాపూర్ సహకర సంఘంలో 5550 మంది రైతులు ఉండగా, వీణవంక పరపతి సహకార సంఘంలో 4610మంది రైతులు సభ్యత్వాలు పొంది ఉన్నారు. ఇంత కాలంగా సంఘాలలో సభ్యత్వం ఉన్న రైతులు, రైతుల యోగక్షేమాలు, వారి కష్టసుఖాలు తెలిసిన వారిని ఓట్ల ద్వారా ప్రత్యేక్షంగా ఎన్నుకునేవారు. ఇప్పుడు రాజకీయంగా పరపతి ఉన్న నేతలకే సహకార సంఘంలో అధ్యక్ష పీఠాలు దక్కనున్నాయి. ఈ 11 సంఘాలలో ఎంపిక చేసిన జాబితాను ఆగష్టు 3వ తేది తర్వాత ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం.

మహిళలకు.. దళితులకు పీఠం దక్కనుందా..?

కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ నియోజకవర్గం ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చైతన్యవంతమైన రాజకీయ చతురత కల్గిన నియోజకవర్గంగా ఇప్పటికే పేరు గడించి ఉంది. అలాంటిది మొదటి సారిగా నియోజకవర్గంలో 11 సహకార సంఘాలకు నామినేటేడ్ విధానంలో పాలకవర్గాలను ఎంపిక చేస్తున్న ఈ తరుణంలో నియోజకవర్గంలోని ఐదు మండల కేంద్రాలు, 107 గ్రామాల పరిధిలో 11 పీఠాలలో ఏ ఒక్క పీఠమైన మహిళ సాధికారితను దృష్టిలో పెట్టుకుని ఏ వర్గం మహిళకైన అవకాశం దక్కనుందా..? అందులో ముఖ్యంగా దళిత సామాజిక వర్గానికి అవకాశం ఉందా..? అన్న సమలోచనలు గత 15రోజులుగా ఐదు మండలాల పరిధిలో రాజకీయ పార్టీల నేతలతో పాటు అనేక సామాజిక వర్గాల ప్రజలు చర్చోపచర్చలు జరుపుకుంటున్నారు. కాంగ్రెస్ అధిష్టానం మహిళలకు.. ముఖ్యంగా దళితులకు అవకాశం ఇస్తుందని ఆశిద్దాం..

సోమవారం హైకోర్టులో.. హియరింగ్..

రైతు సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియను రైతుల ఓట్లతో ప్రత్యేక్షంగా ఎంపిక జరపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పరోక్ష పద్ధతిలో నామినేటేడ్ ప్రక్రియ చేపట్టడంతో ఇప్పటికే పలు రాజకీయ పార్టీల నేతలు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీనితో కొంత నామినేటేడ్ ప్రక్రియ ఎక్కడిక్కడ నిలిచిపోయింది. దీనికి తోడు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదించిన నామినేటేడ్ ప్రక్రియ బిల్లుపై రాష్ట్ర గవర్నర్ ఇంత వరకు అమోదించకపోవడం అనేక ప్రశ్నలకు తావిస్తున్నది. ఇది ఇలా ఉండగా, ఈ నెల 27 సోమవారం రాష్ట్ర హైకోర్టు సోమవారం ఈ నామినేటేడ్ ప్రక్రియపై నమోదైన పిటిషన్‌పై న్యాయమూర్తులు వాద ప్రతివాదుల వాదనలను (హియరింగ్‌ను) వినిపించనున్నారు. దీనిపై సర్వత్ర ఇప్పటికే 14 సంఘాలలో నియామకమైన పాలకవర్గాలతో పాటు కొత్తగా కాబోయే పాలకవర్గాల నేతలలో ఏం కానుందోనన్న భయాందోళనలు పరుగులు తీస్తున్నాయి.

కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి రైతాంగానికి సాగునీరు అందించాలి.....

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: తక్షణమే కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించాలని తెలంగాణ రాష్ట్ర యువ ఆదర్శ రైతు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జెకె డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర రైతాంగం అంతా ఆశతో నింగి వైపు చూస్తున్న వర్షాలు పడకపోవడంతో వ్యవసాయమంతా కూడా సాగుకు నోచుకోకపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతుందనీ తెలిపారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులలో నీటి లభ్యత లేక పంట పొలాలు సాగు కాకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అన్నారు. అసలేరులో వానలకి ముసలి ఎద్దు రంకె లేస్తది అనే నానుడి నుండి నేడు అసలేరులో కొసరు వానలు కూడా పడకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారని తెలిపారు.వేలకు వేల రూపాయలు వెచ్చించి బావులను తవ్వడం ద్వారా ఖర్చులు పెనుబారంగా మారి రైతు మెడకు ఉరితాడు అయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్ర రైతాంగ ప్రధాన సమస్య సాగునీరు దానికోసం కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి పంటలకు సాగునీరు అందించ్చిదని తెలిపారు. కానీ నేటి ప్రభుత్వం గత ప్రభుత్వంపై కక్ష సాధింపులో భాగంగా రైతాంగాన్ని పణంగా పెట్టి పాలన చేయడం జరుగుతుందని తెలిపారు.

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని జండా చౌరస్తా నుండి మసీదు వరకు గల మెయిన్ రోడ్డు వెడల్పు అభివృద్ధికి వ్యాపార, వాణిజ్య యజమానులు సహకరించాలని శనివారం రోజు ఉదయం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. జండా చౌరస్తా వద్ద గల మున్సిపల్ సముదాయ భవనాన్ని, పోస్ట్ ఆఫీస్ మరియు బిఎసఎనఎల్ కార్యాలయ ప్రహరీ గోడను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా జెండా చౌరస్తా నుండి మసీదు రోడ్డు వరకు ప్రతిరోజు రద్దీ ఎక్కువ ఉన్నందున జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు రోడ్డు అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ పాత రోడ్డు 80 ఫీట్లు ఉన్నప్పటికీ మున్సిపల్ కౌన్సిల్ 60 ఫీట్లకు ఏకగ్రీవంగా తీర్మానం చేయగా, వ్యాపారస్తులు, ఇంటి యజమానుల కోరిక మేరకు ఎమ్మెల్యే 55 ఫీట్లకు నిర్ణయించడం జరిగిందన్నారు. దుకాణ యజమానులందరు స్వచ్ఛందంగా 2, 3 రోజుల్లో ఆక్రమణలు తొలగించుకుంటామని హామీ ఇచ్చారని, పట్టణ మెయిన్ రోడ్డు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు మంథని నర్సింగ్, కొట్టె స్వరూప సదానందం, మోలుగురి కమల్, దొడ్డుపల్లి జగదీష్, అస్లాం పర్వేజ్, హీన యబ, గంగుల సంధ్యారాణి సతీష్, తూముల లత శుభాష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పులిపాక రాజు, రామ్మోహన్ రెడ్డి, జవాన్ అనిల్, మున్సిపల్ సిబ్బంది గోడిసేలా శ్రీనివాస్, శంకర్, భూమేష్, శ్రీకాంత్, రసూల్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్‌లో చేరిన ఏఐటీయూసీ సీనియర్ నాయకులు

గోదావరిఖనిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం

కార్మిక సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘాలు విఫలమయ్యాయని విమర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు తోట చంద్రయ్య తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)లో చేరారు. గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి చంద్రయ్యకు పార్టీ కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల భవిష్యత్తు టీబీజీకేఎస్‌తోనే ముడిపడి ఉందన్నారు. ప్రస్తుతం గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, ఆర్జీ1 ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, జావేద్ భాషా, పొలాడి శ్రీనివాస్, ఉప్పలేటి తిరుపతి, చిలకలపల్లి శ్రీనివాస్, కొండ్ర అంజయ్య, జనగాం మల్లేష్, పులిపాక శంకర్, పుప్పాల రవీందర్, దిడ్డి లక్ష్మణ్, సాయిచరణ్, అడ్డగట్ల గోపి, మహేందర్ రెడ్డి, నూతిరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తొలి ఏకాదశి సందర్భంగా బీరన్న దేవునికి ప్రత్యేక పూజలు

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గర్రెపల్లి గ్రామంలో కురుమ-గొల్ల కులస్తులు తమ ఆరాధ్య దైవమైన బీరన్న దేవునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీరన్న దేవునికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబాల ఆయురారోగ్యాలు, పాడిపంటల అభివృద్ధి, గ్రామ ప్రజల సుఖశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పూజా కార్యక్రమాల్లో గ్రామానికి చెందిన కురుమ-గొల్ల కులస్తులు పెద్ద కురుమ దయ్యాల పోచలు, పెద్ద గొల్ల తంగేళ్ల సంపత్, తంగేళ్ల శీను, జాన కొమురెల్లి, దయ్యాల బుచ్చయ్య, కురుమ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో దేవుని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుక భక్తిపారవశ్యంతో సాగగా, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పెద్దలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

విజయరమణారావుకు అభినందనలు

డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్యతో కలిసి శుభాకాంక్షలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు క్యాబినెట్ హోదా కల్పించిన సందర్భంగా శనివారం సాయంత్రం ఆయన నివాసంలో పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్యతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో మరింత బాధ్యతతో ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. క్యాబినెట్ హోదా దక్కడం పెద్దపల్లి నియోజకవర్గానికి గౌరవకారణమని వారు పేర్కొన్నారు. ఈ హోదాతో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విజయరమణారావు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత నిబద్ధతతో పనిచేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేతో కొద్దిసేపు వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించి, నియోజకవర్గ పురోగతికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలి

బోయిన్ పల్లి మండలం / (ప్రభాత వార్త)

బోయిన్ పల్లి మండలంలోని మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించకపోవడం వల్ల వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పలువురి అధికారులపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని పలువురు కోరుతున్నారు. కొంతమంది అధికారులు నిరక్ష్య పూర్వకంగా ఫోన్ కూడా ఎత్తకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వీరిని గుర్తించి పై చర్యలు తీసుకోవాలని బోయిన్ పల్లి మండల వాసులు కోరారు.



విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకోవద్దు

బీజేవైఎం జిల్లా కన్వీనర్ రామగిరి అఖిల్ కుమార్



పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకోవద్దని బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామగిరి అఖిల్ కుమార్ హెచ్చరించారు. శనివారం రోజు పెద్దపల్లి బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, రాష్ట్ర ఫీజు రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ శరత్ చంద్ర, జిల్లా అధ్యక్షుడు కరె సంజీవరెడ్డి సూచనల మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుతో నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించి సుమారు 15,000 కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, మంతెన కృష్ణ, మామిడిశెట్టి రాకేష్, బొల్లం అనిల్, రాజకుమార్, కొమ్ము రాజేందర్, దిలీప్, మధుకరన్, శివసాయి, కుక్క అంజి, కట్ట రోహిత్, అంజి, అనిల్, శ్రీరామ్, కృష్ణ, వినోద్, ఆంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాణదాతలుగా నిలిచిన యువత

పీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో నిర్వహణ

అత్యవసర సమయాల్లో అనేక మందికి రక్తం అందే అవకాశం

రక్తదానం చేయాలని యువతకు పిలుపు





గోదావరిఖని, ప్రభాతవార్త: ప్రాణాలను కాపాడే మహోన్నత సేవగా భావించే స్వచ్ఛంద రక్తదానానికి యువత విశేష స్పందన లభించింది. పీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో శనివారం స్థానిక బేతేలు దర్శన సంఘం చర్చి ఆవరణంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. శిబిరాన్ని ఉద్దేశించి ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్, ట్రస్టీ పెంద్రు డిలైట్ నతానియేల్ రెడ్డి మాట్లాడుతూ, ఒక్క యూనిట్ రక్తం పలువురి ప్రాణాలను కాపాడగలదని అన్నారు. శిబిరంలో సేకరించిన రక్తం అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేసి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. శిబిరం విజయవంతానికి సహకరించిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, స్వచ్ఛంద రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఎం. మహిపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు రక్తదాతలను అభినందించి, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పెంద్రు ప్రజ్వల, ప్రధాన కార్యదర్శి మారం రాజ్‌కుమార్, కోశాధికారి పెంద్రు జీవన్ రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు దాసరి బాలకృష్ణ, జాన్ ప్రశాంత్, ప్రసన్న, సుమంత్‌తో పాటు ట్రస్ట్ సభ్యులు, స్వచ్ఛంద



బి ఆర్ ఎస్ ది రాజకీయ డ్రామా

ఢిల్లీలో చేయాలే గానీ తెలంగాణ లో ఏంది పదేళ్ల పేపర్ లీకేజీ జరిగినప్పుడు చేసిందేమిటి ముందుగా విద్యార్థులకు,యువతకు క్షమాపణ చెప్పాలి అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డిమాండ్



చొప్పదండి,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత అంత ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఉద్యమం చేస్తుంటే, ఇక్కడ బి జె పి కి బీటింగ్ గా పనిచేసే ఇక్కడ ప్రతిపక్షం బి ఆర్ ఎస్ పార్టీ ఇవ్వాళ్ళ సిగ్గు లేకుండా ఇందిరాపార్క్ వద్ద ధర్నా పేరుతో డ్రామాలు చేస్తున్నారని అసెంబ్లీ దళిత సంక్షేమ కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విలేకరుల తో మాట్లాడుతూ ఈ రోజు బి ఆర్ ఎస్ డ్రామాలను యావత్ తెలంగాణ యువత అంతా సిగ్గు పడుతుందన్నారు. నిజంగా ఇవాళ కేటీఆర్ పేరు ఎట్లా ఉందంటే హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందన్నారు. పదేళ్లలో మీరు చేసిన లీకేజీలు, అన్యాయాలు, అక్రమాలు తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు, విద్యార్థి లోకం మర్చి పోలేదన్నారు. ఆరోజు గ్లోబలే నా సంస్థకు ఇంటర్ పేపర్ల విధానాన్ని అప్పజెప్పి 28 మంది విద్యార్థుల బలవన్మరణానికి కారణం అయ్యారన్నారు. అంతమందిని పొట్టన పెట్టుకున్న నీచ చరిత్ర కేటిఆర్ దే అన్నారు. అంతేకాదు ఎస్ఎస్సి పేపర్లు అమ్ముకున్నారు, ఏ ఈ పేపర్లో అమ్ముకున్నారు, ఏ పేపర్ చూసిన ఆరోజు లీక్ కాకుండా బయటికి వచ్చే అవకాశం లేకుండా ఉండే పరిస్థితి లేదు అన్నారు. నిజంగా మీరు మీ ధర్నాలు చేయడం, ఈ డ్రామాలు చేయడం యావత్ తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, యువత నవ్వుకుంటున్నారని అన్నారు. నిజంగా కేటీఆర్ బర్తడే రోజు మీరు చేసిన అవకతవకలపై తెలంగాణ ప్రజలకు, విద్యార్థు లకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పి ఇందిరా పార్క్ వద్దకు వెళ్తారని ఆశించా మన్నారు. కానీ ఎలాంటి క్షమాపణలు చెప్ప కుండా, నిస్సి గ్గుగా అక్కడికి పోయి మేమేమో నీతివంతులం, మేము నీతివంతులం, మేమేదో పదేళ్లలో బాగా పాలించినం, అవసరమైతే కె సి ఆర్ బయటికి వస్తారని చెప్పి పెద్ద పెద్ద ప్రగల్భాలు పలుకుతుండ్రు నిజంగా కె టి ఆర్ మీకు ఏమైనా సోయి ఉందా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీ పై ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుంటే, బి ఆర్ ఎస్ నాయకులు మాత్రం కేవలం వారి రాజకీయ లబ్ధి కోసం తెలంగాణలో నిరసనలు తెలపడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కేటీఆర్ మీ పదేళ్ల పాలన సంగతి ఏంటని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన పేపర్ లీకులు, ఇంటర్మీడియట్ పరీక్ష విధానాలు, నిరుద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మొదట మీరు తెలంగాణ ప్రజలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రోజు మీరు ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ గురించి మాట్లాడకుండా, టెన్త్ పరీక్షల గురించి మాట్లాడకుండా, గ్రూపు1 నోటిఫికేషన్ వెయ్యకుండా పది సంవత్సరాలు కాలయాపన చేసిండ్రు, నిరుద్యోగులను మోసం చేసిన కేటీఆర్ మీరు ఈరోజు ఏమి అర్హత ఉందని ధర్నా చేసిండ్రని మేడిపల్లి సత్యం ప్రశ్నించారు. గతంలో జరిగిన సంఘటనలకు బాధ్యత వహించకుండా నేడు విద్యార్థులు, యువత గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదన్నారు.

పేపర్ లీకేజీలు అరికట్టేందుకు కఠిన చట్టం కేంద్ర ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం


బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి



చొప్పదండి, ప్రభాతవార్త: నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై వెంటనే స్పందించిన ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రి మండలి కఠినమైన చట్టాన్ని తీసుకురావడం బిజెపి కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పనితీరుకు నిదర్శనమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విలేకరులతో మాట్లాడుతూ జేఈఈ, నీట్ వ్యవహారాన్ని అంతా ఎన్ టి ఏ ఒక ప్రైవేటు వ్యవస్థగా చూస్తుందని, దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్ష వ్యవహారంలో పేపర్ లీకేజీ పై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు వెంటనే స్పందించిన ప్రధానమంత్రి మోదీ తక్షణమే కేంద్ర మంత్రి మండలి సమావేశం ఏర్పాటు చేయడమే కాకుండా కఠిన చట్టాన్ని తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వ నిజాయితీని చాటుకున్నారని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా ఎవరైనా పేపర్ లీకేజీకి పాల్పడడం గాని, మాల్ ప్రాక్టీస్కు పాల్పడితే పేపర్ లీకేజీ సవరణ చట్టం ప్రకారం లీకేజీకి పాల్పడిన వారికి 10 సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు 10 కోట్ల రూపాయల జరిమానాలను విధించే అవకాశం నూతన చట్టంతో ఏర్పడిందన్నారు. అలాగే ఉద్యమకారుల డిమాండ్ మేరకు మూడు డిమాండ్లను నెరవేర్చడం కాకుండా సంబంధిత మంత్రి రాజీనామా చేయడం కూడా కేంద్ర ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పాలనలో పదేళ్ల కాలంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఏఈ ఎగ్జామ్ తో పాటు పలు పేపర్ లీకేజీలు జరిగితే వాటిపై కనీసం కెసిఆర్ ప్రభుత్వం స్పందించిన పాపాన పోలేదని, కానీ ప్రైవేటు సంస్థకు సంబంధించిన నీట్ పేపర్ లీకేజీ పై బిఆర్ఎస్ ఆందోళన చేయడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ఎన్ టి ఏ ను యుద్ధ ప్రాతిపదిక మీద ప్రక్షాళన చేపట్టి నూతన విధానాలను రూపకల్ప చేసే ఆదేశాలను కూడా కేంద్ర ప్రభుత్వం జారీ చేయడం మోడీ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు.

కొండగట్టు అంజన్న ఆలయంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పూజలు

మల్యాల,ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బుక్కి వెంకటయ్య శనివారం ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు రైతులకు సమృద్ధి వర్షాలతో పంటలు పండించి సుఖ సంతోషాలు కలగాలని కోరుతూ అంజన్న సన్నిధిలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు, ఆయన రాక సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ లత తోపాటు పోలీసు అధికారులు బొకేలను అందించి స్వాగతం పలికారు, కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ ఈవో ఆంజనేయ రెడ్డి డిఎస్పి రాములు ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్ డిపిఆర్ శ్రీధర్, తహసిల్దార్ శ్రీనివాస్ తో పాటు పోలీసు అధికారులు, అర్చకులు పాల్గొన్నారు



విజేతకు ఫ్రైజ్ మని అందించిన తూడి లచ్చన్న

రామడుగు,ప్రభాతవార్త: రామడుగు మండలం గడి కోటలో సామజిక వేత్త తూడి లచ్చయ్య ఆధ్వర్యంలో గత పది రోజులుగా జరుగుతున్న చొప్ప దండి నియోజకవర్గం స్థాయిలో జరుగుతున్న సి పి ఎల్ 03 శుక్రవారం నాడు ఫైనల్ ఫైనల్ మ్యాచ్ లో మల్యాల, రామడుగు జట్ల మధ్య జరుగగా రామడుగు టీం విజేత గా నిలిచింది .ఈ టోర్నమెంట్ లో ఆరు మండలా ల నుండి మొత్తం 10 టీ ములు పాల్గొన్నాయి. విజేతగా నిలిచిన రామడుగు టీంకి, రన్నర్ టీంకి తూడి లచ్చయ్య బహుమతులు అందజేశారు. బహుమతులతో పాటు విన్నింగ్ టీంకి 30000 రూపాయలు, రన్నర్స్ టీంకి 20000, రూపాయలు క్యాష్ అమౌంట్ అందజేశారు. ఈ కార్య క్రమంలో రామడుగు సర్పంచ్ మొయిజ్, వార్డ్ సభ్యులు, మోతె శ్రీహరి రెడ్డి , ఎల్ల అనూష్, ముంజాల ప్రవీణ్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

చొప్పదండి సహకార సంఘాన్ని ఆదర్శ సంఘంగా తీర్చి దిద్దాలి


చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి, ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చొప్పదండిని ఆదర్శ సంఘంగా నిలపడమే కాకుండా, రైతులకు అత్యున్న తమైన సేవలను అందిస్తూ జాతీయ స్థాయిలో మరోసారి పేరు తీసుకు రావాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు నూతనంగా ఏర్పడిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలవడంతో పాలకవర్గం ను ఎమ్మెల్యే సన్మానించి సత్కరించారు. అనంతరం పాలకవర్గం ఎమ్మెల్యేకు కృతజ్ఞతగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో మంచి పేరు ఉండడంతో పాటు, ఆదాయవరంగా, నిర్వాహన పరంగా జాతీయస్థాయిలో పేరుపొందిన చొప్పదండి సంఘాన్ని అత్యుత్తమ పాలతో పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ నిజాలపురం చందు, డైరెక్టర్లు కొట్టే చందు, గంకిడి కృష్ణారెడ్డి, తాళ్ల పద్మ, మారు తిరుపతిరెడ్డి, లింగంపల్లి దేవదాసు, చొక్కాల కనకయ్య, గాండ్ల రాజయ్య, పెద్దిరెడ్డి గణపతి రెడ్డి, పూదరి సత్యం, కుర్ర రాజయ్య, భక్తు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమం పట్ల నిబద్ధతతో కృషి చేస్తా

బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు భక్తుల లక్ష్మీనారాయణ



చొప్పదండి,ప్రభాతవార్త: దళితుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ, దళిత జాతి అభ్యున్నతికై సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా నిరంతరం కృషి చేస్తానని బిజెపి దళిత మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ నుంచి కరీంనగర్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దళితుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందన్నారు. దళితుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి, జిల్లా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ కుమార్ లకు భక్తుల లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

హనుమాజీపేటలో బెల్ట్ షాపుల బంద్‌కు గ్రామసభ తీర్మానం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్ణయించారు. జూలై 25, 2026 శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఈ మేరకు తీర్మానం చేశారు.గ్రామంలో రాత్రి వేళల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి కొందరు వ్యక్తులు వచ్చి విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. దీంతో ప్రజల క్షేమం, గ్రామంలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని గ్రామసభలో నిర్ణయించారు.ఈ మేరకు ఆగస్టు 5, 2026 తర్వాత గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహించినా లేదా అక్రమంగా మద్యం విక్రయించినా నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకునేలా సంబంధిత బెల్ట్ షాపుల యజమానులకు నోటీసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాంకే మధు, ఉపసర్పంచ్, వార్డు



సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ జాంకే మధు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కోరారు.

చందుర్తి లో మహాలక్ష్మి ఆలయంలో అఖండ భజన కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

చందుర్తి/ ప్రభాతవార్త





చందుర్తి మండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి ఆలయంలో తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని సాదు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమం శనివారం ప్రారంభమైంది, ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి సందర్భంగా అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ఈ అఖండ భజన కార్యక్రమం ఆదివారం ఉదయం 11 గంటల వరకు కొనసాగనుంది, 24 గంటల పాటు భజన



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రంలో గత కొద్ది సంవత్సరాల నుండి తొలి ఏకాదశి సందర్భంగా అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు, అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అఖండ భజన కార్యక్రమాన్ని చేపట్టిన బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ అఖండ భజన కార్యక్రమంలో గ్రామ సర్పంచి పులి సత్యం గౌడ్. మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ మోతే బాబు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టె ప్రభాకర్. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బాసెట్టి భాస్కర్ నాయకులు చింతపంటి రామస్వామి. దూది శ్రీనివాసరెడ్డి. సంతపురి బాలు. పొంచెట్టి శంకర్. కత్తి శంకరయ్య గౌడ్ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు,

వేములవాడ వార్త

అఖండ భజన కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి

చందుర్తి / ప్రభాతవార్త



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జరిగిన అఖండ భజన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. మర్కట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం ఆలయంలో సాధు సజ్జన భజన మండలి వారు అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డిని మహాలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య నాయకులు భైరగోని రమేష్,దుమ్మ ఆనంద్, పోతరాజు నగేష్,లింగాల మల్లయ్య, సిరికొండ మల్లయ్య, రమేష్, కిషన్,అనిల్, రవీందర్ చారి, భాషేట్టి భాస్కర్, మోతే బాబు,గుడిసె దేవరాజు , విక్కుర్తి సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

ఖబర్దార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కాంగ్రెస్ అనుచరులను అదుపు లో పెట్టుకో

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



బోయిన్ పల్లి మండలం / (ప్రభాత వార్త) బోయిన్ పల్లి మండలంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అనుచరులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు. బోయినపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు.బోయినపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తొంటి మధుకర్ కేసీఆర్, కేటీఆర్ లేదా రైతుల సమస్యలు, సాగునీటి అంశాలపై వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకే ఎమ్మెల్యే పీఆర్ఓ, మల్యాల విశ్వనాథం అనే వ్యక్తి ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషిస్తూ, మరోసారి పోస్టులు పెడితే చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. కేవలం బోయినపల్లిలోనే కాకుండా చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కాంగ్రెస్ నాయకులు రౌడీయిజానికి పాల్పడుతున్నారని సుంకె రవిశంకర్ విమర్శించారు. మల్యాలలో మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ ఇంటిపై జరిగిన దాడి, కొడిమ్యాల మండలం రామకృష్ణాపూర్‌లో జరిగిన ఘటనలను గుర్తు చేస్తూ ఇవన్నీ అధికార పార్టీ అండతోనే జరుగుతున్నాయని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన అనుచరులను అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే తాము కూడా తగిన విధంగా స్పందించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమాన్ని అహింసా మార్గంలో నడిపించిన తమ సహనాన్ని పరీక్షించవద్దని, రెచ్చగొట్టే చర్యలు కొనసాగితే గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

శుద్ధజలంతో వ్యాధుల దూరం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కిష్టంపేటలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

చందుర్తి / ప్రభాతవార్త





చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు 3.00000 లక్షలతో నెల కోల్పోయిన శుద్ధ జల మంచినీటి కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. గ్రామంలో శుద్ధ జలం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచ్ దేవరాజు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తన నిధుల నుండి మూడు లక్షలు మంజూరు చేయడంతో గ్రామంలో ప్లాంట్ ను నెలకొల్పి శనివారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్. ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి,నాయకులు చింత పంటి రామస్వామి,బాణాల లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, ఎనగంటి శంకర్. గసికంటి ప్రభాకర్. సంతపురి బాలు.ఏగోలపు శ్రీనివాస్, కటకం మల్లేశం. బొడిగే అనిల్.నేతికుంట జలపతి. దూది శ్రీనివాసరెడ్డి వార్డు సభ్యులు పాల్గొన్నారు

గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీప్రత్యేక పూజలు,

అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం

గోదావరిఖని ,ప్రభాతవార్త:హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని పట్టణంలోని దేవాలయాలు శనివారం భక్తులతో కిక్కిరిశాయి. తెల్లవారుజాము నుంచే ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఆలయాలకు చేరుకుని శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గోవింద నామస్మరణ, భజనలు, వేదమంత్రాల నడుమ ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ప్రత్యేకించి బస్ డిపో సమీపంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించగా, భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయ అర్చకులు విష్ణు సహస్రనామ పారాయణం, ప్రత్యేక హారతులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.పట్టణంలోని ఇతర శ్రీమహావిష్ణు ఆలయాలతో పాటు లక్ష్మీనారాయణస్వామి, సాయిబాబా, ఆంజనేయస్వామి దేవాలయాల్లో కూడా తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపవాసాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీలు తాగునీరు, క్యూలైన్ నిర్వహణ, ప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లు చేశాయి. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వచ్ఛంద సేవకులు భక్తులకు సహకరించారు.తొలి ఏకాదశి సందర్భంగా గోదావరిఖని పట్టణమంతా భక్తిరసంలో మునిగిపోయింది. ఆలయాలన్నీ గోవింద నామస్మరణతో మార్మోగగా, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు తొలి ఏకాదశి రోజున ఉపవాసం, విష్ణు ఆరాధనకు విశేష ప్రాధాన్యం ఉందని పేర్కొంటూ, ప్రతి ఏడాది ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నామని తెలిపారు.



క్వార్టర్స్‌లో సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిఎం కు వినతి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జోన్ 1 జోన్ 2 శ్రీలంక క్వార్టర్స్ లో నివసిస్తున్న సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్ జీ-3 జిఎం కార్యాలయంలో ఆర్ జీ-3 జిఎం సుంకరి మధుసూదన్ కు గ్రామ సర్పంచ్ చిందం మహేష్ శనివారం వినతిపత్రం అందజేశారు. పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జోన్-1, జోన్-2 శ్రీలంక క్వార్టర్స్ ప్రాంతంలో సింగరేణి కార్మికులు మరియు వారి కుటుంబాలు నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలోని కార్మికుల పిల్లలు ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లేందుకు బస్సుల కోసం రోడ్డు పక్కన వేచి ఉండాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం



బస్ షెల్టర్ సౌకర్యం లేకపోవడంతో చిన్నారులు, వారి వెంట వచ్చే కుటుంబ సభ్యులు, మహిళలు, వృద్ధులు మరియు ఇతర ప్రయాణికులు ఎండ, వర్షాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కావున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, జోన్-1, జోన్-2 శ్రీలంక క్వార్టర్స్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం 6 బస్ షెల్టర్లను నిర్మించి, సింగరేణి కార్మికుల కుటుంబాలు, విద్యార్థులు మరియు ప్రయాణికులకు అవసరమైన సౌకర్యం కల్పించాలని,అదేవిధంగా, సెంటినరీ కాలనీలోని అన్ని క్వార్టర్స్‌లో తాగునీటి పైప్‌లైన్ మరియు డ్రైనేజ్ పైప్‌లైన్ ఒకే చోట ఉండటం వల్ల సింగరేణి కార్మికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఇంతకుముందు కొన్ని క్వార్టర్స్‌కు ఏర్పాటు చేసిన విధంగానే, మిగిలిన అన్ని క్వార్టర్స్‌కూ ముందు భాగం నుండి తాగునీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసి, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో కోరారు. సింగరేణి కార్మికుల సమస్యల ను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తానని జిఎం హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

నాటుసార అమ్ముతూ పట్టుబడిన ముగ్గురు బైండోవర్



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో గతంలో నాటు సారాయి అమ్ముతు పట్టుబడిన ఆలం సరిత, ఉండ్రాతి రాజేశం, చెవ్వ సరోజన ముగ్గురు వ్యక్తులను రామగిరి తహసిల్దార్ పర్నాంది సుమన్ ఎదుట శనివారం ఒక లక్ష రూపాయల జమానత్తో ఒక సంవత్సర కాలానికి 129 బిఎన్ ఎస్ ఎస్ 2023 ప్రకారం బైండోవర్ చేయడం జరిగిందని మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా రామగిరి మండలంలో ఎవరైనా చట్ట నిషేధ నాటు సారాయి అమ్మిన తయారుచేసిన రవాణా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాటు సారాయి సంబంధిత విషయాలు ఎవరైనా కంప్లైంట్ చేయవలసిన వారు 8712658820 నెంబర్ కి తెలుపగలరని మరియు వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది,బాలకృష్ణ, రఘుపతి,విజయ, రవి పాల్గొన్నారు.

సింగరేణి సహకారంతో నాలుగు కూడలిలో లైట్లు ఏర్పాటు



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సెంటినరీకాలనీ సి2 క్వార్టర్లలో పలు చౌరస్తాలలో హైమస్ లైట్ల బిగింపు ప్రారంభం అయింది. సి2 క్వార్టర్లలోని పాత ఆంధ్రాబ్యాంక్ చౌరస్తాలో, నర్సరీ చౌరస్తాలో, సి2 ఆఖరి క్వార్టర్లలోని రెండు చౌరస్తాలో లైట్లు బిగించాలని జీఎం సుంకర మధుసూదన్ కు గతంలో రత్నావూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు వినతిపత్రం అందించారు. జీఎం సుంకర మధుసూదన్ ఆదేశాలతో ఆర్జీ2 వర్క్ షాప్ ఇంచార్జి ఎర్రం వెంకటరామిరెడ్డి ఈ లైట్లు అందించారు. దీనితో ఈ లైటింగ్ స్తంభాలను సెంటినరీ కాలనీ ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు తో పాటు ఉపసర్పంచ్ బాద్రవు ప్రవళికప్రశాంత్, వార్డ్ సభ్యులు బత్తుల రాజమణిరమేష్, జుట్టు యశోద, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, అల్లి రమేష్, సెక్రటరీ గంగుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో తాళ్లబాట నుండి తూలమూల పొలాలకు వెళ్లే మార్గంలో రైతులు వర్షాల కారణంగాఎదుర్కొంటున్న సమస్యను సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్ పరిష్కరించారు. వర్షాల కారణంగా ఆ మార్గంలో వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ శనివారం ఆ మార్గంలో మొరం పోయించి మరమ్మతు చేయించారు. రైతుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ, వ్యవసాయ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్న సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్‌లకు తూలమూల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, వార్డు సభ్యులు దుండే జ్యోతి రాణి రాజేందర్, బందారపు సాగర్, కోమల్ల సంధ్య తిరుపతి, రైతులు జట్టవేన రాజయ్య, బకతట్ల కుమార్, కంచు కుమార్, బకతట్ల దేవేందర్, జెట్టావేనా సంపత్, మేడవేన రవి, కలవేన తిరుపతి, యాదగిరి మల్లికార్జున్, జట్టవేన రవీందర్, సంపత్, శ్రీ దార్ల సది, యాదగిరి స్వామి, ముత్తె మహేష్ గోవిందుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుములకు ధైర్యాన్ని అందించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని ప్రభాతవార్త:

మంథని మాజీ ఉపసర్పంచ్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ తల్లి గౌరమ్మ అనారోగ్యంతో సికింద్రాబాద్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుని ఐసీయూలో ఉండగా శనివారం మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించి ధైర్యాన్ని అందించారు. సికింద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి అనారోగ్య కారణంగా శస్త్రచికిత్స అనంతరం ఐసీయూలో చికిత్స పొందుతున్న గౌరమ్మను పరామర్శించిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి ప్రధాన వైద్యులు, సీనియర్ అంకాలజిస్ట్ డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ రావు తో ఆరోగ్య పరిస్థితిని, వైద్యులు అందిస్తున్న చికిత్సపై వివరాలు తెలుసుకొన్నారు. ఆమె త్వరగా కోలుకోనే విధంగా చికిత్స అందించాలని కోరారు. అదేవిధంగా సతీష్ కు ధైర్యం చెబుతూ, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అయన వెంట మహేంద్ర నాథ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మంథని వార్త



మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మంథని ప్రభాతవార్త:

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంథని మాజీ ఉపసర్పంచ్, హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ తల్లి గౌరమ్మ ను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామార్శించారు. సికింద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్య కారణంగా శస్త్రచికిత్స అనంతరం ఐసీయూలో చికిత్స పొందుతున్న గౌరమ్మ ను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న చికిత్స పై వివరాలు తెలుసుకొని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

గోదావరి నది తీరాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



మంథని ప్రభాతవార్త:

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని గోదావరి తీరానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ చైర్మన్ పొడ్నాల శ్రీనివాస్ శనివారం ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీటి సదుపాయం, వాటర్ షవర్స్, పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రత చర్యలు చేపట్టడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేలా మున్సిపల్ యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని గోదావరి తీరాన్ని సుమారు రూ. 20 కోట్ల వ్యయంతో అత్యాధునిక మహాప్రస్థానంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా రూపొందిస్తామని తెలిపారు. అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అభివృద్ధి, సంక్షేమం, ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్ వంశీ, నాయకులు జంభోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, గుండా రాజు పాల్గొన్నారు.

ఎస్సీ వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

మంథని ప్రభాతవార్త:



జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్ శనివారం మంథని పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, కాలేజీ బాయ్స్ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలో ఉంటున్న విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం, తాగునీరు, పరిశుభ్రత, వసతి సౌకర్యాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, బిల్లులతో సహా పలు రికార్డులను పరిశీలించారు. వసతి గృహాల్లో ఎలాంటి లోపాలు లేకుండా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సకాలంలో అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారులు తిరుపతి, రమేష్ లకు తగు సూచనలు చేశారు. నాణ్యమైన ఆహారం, క్రమం తప్పకుండా మెనూ పాటించాలని, విద్యార్థుల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని ఆదేశించారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం రాకుండా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రవీందర్ సూచించారు.

ధర్మారం అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా గోపూజ వేడుకలు

ఎండపల్లి ప్రభాత వార్త

ధర్మారం లోని హరిహరసుత అయ్యప్ప స్వామి ఆలయంలో తొలి ఏకాదశి రోజును పురస్కరించుకొని ఆలయ పూజారి నర్సింగరావు గోమాతకు పూలదండలు పసుపు కుంకుమలతో అలంకరించి మంత్రోత్సవాలతో గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఆలయ వ్యవస్థాపకుడు తాటిపల్లి ఈశ్వర్ స్వామి గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఅయ్యప్ప స్వామి భక్తులు మరియు స్థానిక ప్రజలు తొలి ఏకాదశి సందర్భంగా సుఖసంతోషాలతో ఉండాలని వేద మంత్రాలతో



పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులు కు మరియు స్థానిక ప్రజలు కు ఆలయ పూజారి నర్సింగరావు తీర్థప్రసాదాలు అందజేశారు.

వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

నృసింహాలయాన్ని దర్శించుకున్న భక్తులు

ధర్మపురి,ప్రభాతవార్త





ధర్మపురి క్షేత్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తొలి ఏకాదశి పండుగ వేడుకల్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. పండగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులతో పాటు స్థానిక భక్తులు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. దేవాలయంలో మెదపండితులు,అర్చకులు స్వామివారికి షోడ శోపచారపూజ, క్షీరాభిషేకం, తులసి అర్చన, సప్త హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు ఉపవాసం ఉంటూ,తమ ఇండ్లలో సైతం పూజలు.నిర్వహించారు. దేవాలయంలో ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణారావుకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి,శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట విజయరమణా రావు పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నందుకు ఫలితంగా మంత్రి హోదా రావడం చాలా సంతోషకరం మని అన్నారు.అనంతరం తొలి ఏకాదశి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదురి శ్రీనివాస్,పోరండ్ల స్వామి,యూత్ కాంగ్రెస్ జూలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అమరగాని సాయి గౌడ్,ఆవుల సంతోష్ యాదవ్,నెరువట్ల మహేందర్,కూసి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



వర్షాకాలంలో పంటల పనులు ప్రారంభమయ్యే వేళ వచ్చే తొలి ప్రధాన పండుగ అయిన తొలి ఏకాదశిని మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం తో పాటు మండల లోని ప్రజలు ఉదయం నుంచే సమీప దేవాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీమహావిష్ణువు ఆశీస్సులు పొందారు.హిందూ సంప్రదాయం ప్రకారం తొలి ఏకాదశి రోజున ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేసి, మరుసటి రోజు ద్వాదశి ఉదయం శ్రీమహావిష్ణువును పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు తొలగి, సర్వ శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.ఈ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో ప్రతి శనివారం హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం నిర్వహిస్తున్నారు,శ్రీ కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా రైతులు, భక్తులు రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని దేవుడిని ప్రార్థించారు. ఆలయ పూజారులు తిరునహారి సత్యనారాయణ చార్యులు,రెవెల్ల తిరుపతి చార్యులు,ఎదులాపురం బాస్కరాచార్యులు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలి

టిఎన్జిఓస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలి అని టిఎన్జిఓస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అన్నారు. శనివారం పెద్దపల్లి ఐఎంఏ హాల్ లో తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా 2026-29 తొలి కార్యవర్గ సమావేశం బొంకూరి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ సంచలనాత్మక నిర్ణయాలతో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి చెల్లింపులు లేకుండానే 1 కోటి రూపాయలు ఆ పైన ప్రమాద భీమా సౌకర్యం కల్పించడమే కాకుండా, ఉద్యోగులకు ఈహెచ్ఎస్ స్కీం ని ప్రవేశ పెట్టి ఎన్నో ఉద్యోగ కుటుంబాలకు భరోసా ఇస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా, మానసికంగా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిపిఎస్ ఉద్యోగులకు మేలు చేకూర్చాలని కోరారు. ఆంక్షలులేని ఈహెచ్ఎస్ విధానాన్ని రూపొందించి ఉద్యోగులకు సులువైన వైద్య సేవలు అందించాలని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పిఆర్సి, డిఏ, పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ, మిగతా ఉద్యోగ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగుల ప్రయోజనాలే సంఘానికి ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు.సమావేశంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అనిత రెడ్డి, కోశాధికారి కొమురయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, స్వప్న కుమారి, సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్, శ్రీధర్, రమేష్, సౌమ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి, పబ్లిసిటీ సెక్రటరీ నిశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు శిల్పారెడ్డి, స్వప్న, శివధర్మతేజ, ముస్తఫా, నామినేటెడ్ సభ్యులు రాజారత్నం, సంపత్, శ్రీనివాస్, పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, రామగుండం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సరిత, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యమ్మ, రాజిరెడ్డి, మంథని యూనిట్ అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఇంటర్ ప్రవేశాలకు కౌన్సెలింగ్

గొల్లపల్లి, జూలై 25 (ప్రభాతవార్త):

మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం (ఎంజెపి) ఆధ్వర్యం లో ప్రస్తుత విద్యా సంవత్సరానికి జగిత్యాల జిల్లా పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఈ నెల 27న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ చెరుకు సుస్మిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.బాలురకు ఎంపీసీ, బైపీసీ గ్రూపులు,బాలికలకు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన పదో తరగతి (ఎస్ఎస్సీ-2026) పరీక్షలో ఉత్తీర్ణులై 450 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు అర్హులని తెలిపారు.కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు ఎస్ఎస్సీ మార్కుల మెమో, ఆధార్ కార్డు (ఒరిజినల్, జిరాక్స్), ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ), ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.కౌన్సెలింగ్ జూలై 27 (సోమవారం) ఉదయం 10 గంటలకు జగిత్యాలలోని ఎంజెపి విలీన బాలుర జూనియర్ కళాశాల (పికప్ పాయింట్ సమీపంలో) నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి అవసరమైన ధృవపత్రాలతో హాజరై కౌన్సెలింగ్‌లో పాల్గొనాలని కోరారు.మరిన్ని వివరాలకు 9154102664 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా కన్వీనర్ చెరుకు సుస్మిత సూచించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజల భద్రత మరింత మెరుగవుతుంది

-సిఐ రాం నర్సింహారెడ్డి

ధర్మపురి,ప్రభాతవార్త.



సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజల భద్రత మరింత మెరుగవుతుందని ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో శనివారం గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, రోడ్డు భద్రత నియమాలు, డ్రగ్స్ నివారణతో పాటు సైబర్ నేరాల నివారణ పై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గ్రామ సర్పంచ్ కాసారపు బాల గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేష్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణ పనులు వేగవంతం

దాతల సహకారం కోసం కమిటీ పిలుపు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలో నూతన రామాలయ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం భక్తులు, దాతల సహకారంతో ఈ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా ప్రస్తుతం ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ శిల్పుల ఆధ్వర్యంలో రాతి కట్టడాలు, గర్భాలయ పనులు చురుగ్గా సాగుతున్నాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...భక్తుల విరాళాలతోనే ఆలయ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే విరాళం ఇస్తామని పేర్లు రాసిన దాతలు తమ విరాళాలను వెంటనే కమిటీకి అందజేయాలని,అలాగే కొత్త దాతలు కూడా ముందుకు వచ్చి రామాలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. దాతల సహకారంతోనే ఈ పవిత్ర కార్యం సంపూర్ణమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో జీవిత ఖైదు పడేలా విచారణ చేపట్టాలి

-బాధిత కుటుంబానికి ఎస్సీ,ఎస్టీ చట్టం ప్రకారం పరిహారం,అన్ని ప్రభుత్వ సహాయాలు

-ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టాలి

-రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలంలోని చింతలపేట గ్రామానికి చెందిన కరె సునీత ఇటీవల హత్యకు గురికాగా..బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని,నిందితులకు చట్టప్రకారం జీవిత ఖైదు పడేలా అధికారులు సమర్థవంతంగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని చింతలపేట గ్రామంలో హత్యకు గురైన కరె సునీత కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ..దళిత మహిళ సునీత హత్య అత్యంత దారుణమైనదని, సభ్య సమాజం మొత్తం ఇటువంటి ఘటనలను ఖండించాలని,పరువు హత్యలు జుగుప్సాకరమైనవని,సమాజంలో ఇటువంటి ఘటనలకు ఏమాత్రం తావు ఉండకూడదని పేర్కొన్నారు.అనంతరం హత్య కేసు దర్యాప్తు పురోగతిపై సంబంధిత పోలీసు,రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకుని,కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి,ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టి నిందితులకు జీవిత ఖైదు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిందితులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోకుండా, వారికి జీవిత ఖైదు పడే వరకు ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఈ కేసును పర్యవేక్షి స్తుందని స్పష్టం చేశారు.బాధితురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారని,వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని,బాధిత కుటుంబానికి ఎస్సీ,ఎస్టీ (అత్యాచార నిరోధక)చట్టం ప్రకారం అందాల్సిన పరిహారం,పునరావాసం, ఇతర ప్రభుత్వ సహాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.గత వారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.4,12,500/ పరిహారం అందజేశారని తెలిపారు.పోలీసులు చార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం ఎస్సీ,ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం ప్రకారం మిగిలిన పరిహారం కూడా విడుదల చేయడంతో పాటు,బాధితురాలి పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన నిబంధనల మేరకు సహాయం, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం తరఫున అందాల్సిన ఇతర అన్ని సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి.ఎస్.లత,ఆర్.డి.ఓ. నరసింహారావు, డీఎస్పీ రాములు,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు,ప్రవీణ్, నీలాదేవి,రాంబాబు,శంకర్,ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్,తాహశీల్దార్ నీతా, జిల్లా అధికారులు,పోలీసు అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభం

వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలే మేలు

ప్రభుత్వ విప్ విజయరమణరావు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం జలసిరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓదెల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.46,30,336 విలువైన కల్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు నాణ్యమైన రెవెన్యూ సేవలు అందుతున్నాయని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొద్ది నెలల క్రితం శ్రీరాంపూర్‌లో తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించగా, ఇప్పుడు ఓదెలలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఓదెలకు కోర్టు మంజూరైందని, త్వరలో నూతన కోర్టు భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం దశలవారీగా భూ పునఃసర్వే చేపడుతోందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటికే 23 గ్రామాల్లో భూ పునఃసర్వే ప్రారంభమైందని, రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.జిల్లాలో డబుల్ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, పోత్కపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. గత ఏడాది టెయిల్ ఎండ్ ప్రాంతాలకు కూడా సాగునీరు అందించామని, చెరువులను ముందుగానే నింపడం వల్ల ప్రస్తుతం కొంత మేర నీటి లభ్యత ఉందని పేర్కొన్నారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా కందులు, మొక్కజొన్న, చిరుధాన్యాలు, నువ్వులు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేస్తే భవిష్యత్తులో తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇటీవల కురిసిన వర్షాలను చూసి నీటి సమస్య ఉండదని భావించడం సరికాదన్నారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ ప్రతి ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా అందిస్తున్నామని, ఇటీవల తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. వరి కొనుగోళ్లలో క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను కూడా ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని, ఇటీవల గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అభినందించారు. గత రెండేళ్లలో ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.5.5 కోట్ల నిధులు వెచ్చించినట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయని, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రూ.53 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి మరో రెండు నెలల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరీక్షలన్నీ ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సూపర్ లెనోవా ప్రభావం ఎక్కువ ఉండడం వలన ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రైతులను హెచ్చరించారు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం దశల వారిగా అన్నం పున్నం సర్వే చేపడుతుందని తెలిపారు పెద్దపల్లి జిల్లాలో ఇప్పటికే 23 గ్రామాలలో పూనం సర్వే సర్వే ప్రారంభమైందని రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు, తహసిల్దార్ వనజ, ఎంపీడీవో అనిల్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు, మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్ లు మరియు మార్కెట్, సింగిల్ విండో, ఆలయ చైర్మన్లు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,కూర మల్ల రెడ్డి,చికట్ల మండయ్య, ఆళ్ల సుమన్ రెడ్డి, పిట్టల రవికుమార్, కనికిరెడ్డి సతీష్, ఆకుల మహేందర్, గోపు నారాయణరెడ్డి, గుండేటి ఐలయ్య యాదవ్ ,సామ డిల్లి శంకర్,రెడ్డి రజినికాంత్, గోపతి శ్రీలత ప్రవీణ్, చింతిరెడ్డి విజేందర్ రెడ్డి, బోడకుంట చిన్నస్వామి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, పుప్పాల శంకర్, పడాల రాజు,కంకణాల భాస్కర్ రెడ్డి,ఊరగొండ వినయ్, పల్లె కనకయ్య, గంశెట్టి ప్రభాకర్, తంగేళ్ళ నర్సింహారెడ్డి, రంగు మల్లేశంగౌడ్, గోలి లింగారెడ్డి, గ్యారవేణి నాగరాజు, జీల రాజు, మధ్యనవేణి రవి,చొప్పరి రాజయ్య చిట్ల రాము, ఆవుల ప్రసాద్, మంగ శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి సంధ్యారాణికుమార్,నాగపురి రవి, బోడకుంట శంకర్, నిమ్మ నాయక్, గట్టు యాదవ్, చింతం స్వామి, తీర్థాల వీరయ్య,సంపత్ రెడ్డి, గడిగోపుల సంతోష్, వంగ శ్రీనివాస్,సోముల సాగర్, రాకేష్,సంతోష్,, అరుణ్,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

షాపు కూల్చివేతపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్

- కలెక్టర్, ఎస్పీ, దేవాదాయ కమిషనర్‌కు నోటీసులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలో దళిత బిజెపి కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం రావు షాపు కూల్చివేతపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ ఘటనలో భాగంగా కలెక్టర్, ఎస్పీ, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌లకు నోటీసులు జారీ చేసింది. షాపుకూల్చివేతకు సంబంధించిన పూర్తి వివరాలు, ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, బాధితుడి ఫిర్యాదుపై విచారణ పురోగతి తదితర అంశాలతో కూడిన సమగ్ర నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని అధికారులను కమిషన్ ఆదేశించింది. గత నెల వేములవాడ 17వ వార్డు బిజెపి కౌన్సిలర్, దళిత నాయకుడు కొండ్లెపు ముత్యం నిర్వహస్తున్న షాపును ఆలయ అధికకారులు, సిబ్బంది తొలగించిన విషయం విధితమే. తాను దళితుడనే కారణంతోనే కక్షపూరితంగా తన షాపును లక్ష్యంగా చేసుకొని కూల్చివేశారని ముత్యం ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీంతో గత నెల 20న జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆయన ఆశ్రయించారు. ఫిర్యాదును పరిశీలించిన కమిషన్ సభ్యుడు వడ్డపల్లి రాంచందర్ సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, ఘటనపై పూర్తి వివరణతో కూడిన నివేదికను 15 రోజుల్లోపు అందజేయాలని ఆదేశించారు. శనివారం కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం, బిజెపి కౌన్సిలర్లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత నెల రోజులుగా షాపు ఖాళీ చేయాలని ఆలయ అధికారులు, సిబ్బంది ప్రతి రోజూ వచ్చి వేధింపులకు గురి చేశారని, ఈ నెల 4న డీఈఓ భాస్కర శర్మ ఆధ్వర్యంలో సుమారు 20 మంది అధికారులు, సిబ్బంది వచ్చి తన షాపును పూర్తిగా ధ్వంసం చేసి సుమారు లక్ష మేర నష్టం కలిగించారని, అనంతరం మీడియాకు ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం పేరుతో దేవాలయం ముందు ఆక్రమణ తొలగించామని ప్రకటించారని, అయితే ఆ విభాగాన్ని ఎవరు ఏర్పాటు చేశారో.. ఏ అధికారుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారో స్పష్టత లేదని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీంతో జాతీయ ఎస్సి కమిషన్ సభ్యున్ని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పందించిన ఎస్సీ కమిషన్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, దేవాదాయ శాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసి, 15 రోజుల్లో కేసు నమోదు, విచారణ, నష్టపరిహారం అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, నాయకులు బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజ్యంతోపాటు తదితరులున్నారు.

వార్డుల పర్యటనలో మేయర్

గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం తెల్లవారుజామున 10వ డివిజన్ రామ్‌నగర్‌లో పర్యటించిన ఆయన పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.2ఏ ఇంక్లైన్ మోరీ వద్ద కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు పనులను పరిశీలించిన మేయర్, ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని ఆదేశించారు. రహదారులకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలను కత్తిరింపజేయడంతో పాటు రామాలయం వెనుక రోడ్డు మధ్యలో నిలిచిపోయిన మురుగునీటి సమస్యను గుర్తించి భూగర్భ మురుగునీటి కాలువను శుభ్రం చేయించారు. వర్షాకాలంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా అన్ని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన నగర నిర్మాణం ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఇంటి చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో వేయకుండా నెలకు రూ.50 చెల్లించి ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోకు అందించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించనున్నట్లు హెచ్చరించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి కుటుంబం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని డివిజన్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.అనంతరం 2, 32, 33, 34, 49వ డివిజన్లలో పర్యటించిన మేయర్ రోడ్లు, కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, వెంగళ బాపు, తోట మమత, మెరుగు భూలక్ష్మి /, స్వప్నప్రియ, నాయకులు విజయ్, కుమార్, అభిషేక్, భరత్, సాగి సంతోష్‌రావు, టీపీఓ నవీన్, ఏఈ అన్వేష్, మీర్ తదితరులు పాల్గొన్నారు.



బీరన్న గుడిలో బోనాల వేడుక

పలు గ్రామాలలో కురుమల సందడి

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త



పట్టణంలోని గొల్లగూడెంలో ఉన్న బీరన్న ఆలయం శనివారం బోనాల వేడుకకు వేదికగా మారింది. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గొల్లగూడెంలోని కురుమ కుటుంబాలు పండుగ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో వచ్చే తొలి ఏకాదశి నాడు ఈ వేడుకలు జరుపుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితిగా వస్తున్నది. పండుగ సందర్భంగా శనివారం ఉదయం నుండే బీరన్న గుడి వద్ద దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సెంటర్‌లో కురుమ సంఘం జెండాను ఆవిష్కరించారు. అదే రోజు సాయంత్రం ఇంటింటికి బోనాలతో తరలిన మహిళలు బీరన్న గుడి వద్దకు డోలు వాయిద్యాలు, నృత్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. గుడి ప్రదక్షిణ చేసి గుడిలో బోనాలను వరసగా పేర్చి దేవతలకు సమర్పించారు. పాడి పంటలు సమృద్ధిగా ఇవ్వాలని దేవతలకు మొక్కుకున్నారు. అదేవిధంగా మండలంలో కురుమ కుటుంబాలు నివాసముండే పలు గ్రామాలలో కూడా తొలిఏకాదశి సందర్భంగా బీరన్న దేవుడికి బోనాలు సమర్పించారు. బొల్లెపెల్లి గ్రామంలో జరిగిన వేడుకల్లో పలువురు ప్రత్యేక వస్త్రధారణతో సందడి చేసారు. ఆలయ ప్రాంగణం వద్ద మహిళలు ఊయల పాటలు పాడుతూ దేవతలను ప్రార్థించారు. గొల్లగూడెంలో జరిగిన వేడుకల్లో కురుమ కుల పెద్దలు చీర భిక్షపతి, కుండె కిషన్, మండల మల్లేష్, మండల కొమురయ్య, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త

గ్రామాల్లో గంజాయితో పాటు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు గ్రామ స్థాయిల్లో 'విలేజ్ యాంటీ డ్రగ్ కమిటీ'ను ఏర్పాటు చేయనున్నట్లు గూడూరు సిఐ వినయ్‌కుమార్ వెల్లడించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని సర్పంచ్‌లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి దశలో మండలంలోని 20 గ్రామాలను ఎంపిక చేసి అక్కడ ప్రత్యేక కార్యాచరణను అమలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకొరకు గాను ప్రతి గ్రామంలో సర్పంచ్ సారథ్యంలో విలేజ్ యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ఇతర భాధ్యతాయుత వ్యక్తులను ఈ కమిటీలలో భాగస్వాములను చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలతో పాటు యువతను చెడు వ్యవసనాల వైపు వెళ్లకుండా వారిని విద్య, క్రీడలు, ఉపాధి మార్గాలు, వ్యక్తిత్వ వికాసం దిశగా ప్రోత్సహించే కార్యక్రమాలను ఈ కమిటీలు చేపడతాయన్నారు. గంజాయి రహిత గ్రామాల లక్ష్యాన్ని సాధించడంలో ప్రజలందరి సమిష్టి కృషి అవసరమన్నారు. ఇందుకొరకు ప్రతి ఒక్కరు భాధ్యతాయుతంగా ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సత్యనారాయణ పాల్గొన్నారు.



రాజకీయాలకతీతంగా " సర్ "ను నిర్వహించాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :

రాజకీయాల కతీతంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ " సర్ "ను నిర్వహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు. శనివారం ఫూలే ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యకేంద్రంలో జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వయంచి మాట్లాడుతూ చైతన్యవంతమైన తెలంగాణలో మిగతారాష్ట్రాల మాదిరిగా ఓటర్ల తొలగింపు కుటిలయత్నాలు చెల్లవని, వారంరోజులపాటు ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాస్ ఆధ్వర్యంలో " సర్ " ప్రక్రియపై నిర్వహించిన సెమినార్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ



ప్రాంతాలతో పోల్చితే నగరాల్లో సర్ ప్రక్రియ మందకొడిగా కొనసాగుతున్నదన్నారు. తమ నియోజకవర్గంలో బిఎల్ఓలు, బిఎల్ఎల సహకారంతో ఇప్పటివరకు 58శాతం సర్ ప్రక్రియ పూర్తి చేయించామని, ఇంకా వారంరోజుల సమయంలో 80శాతం ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం మాట్లాడుతూ సర్ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆగస్టు 3 వరకు ఈ ప్రక్రియ పూర్తికానుందని, ఆగస్టు 8వ తేదీన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడుతుందని వివరించారు. 141 కోట్ల జనాభాకు సర్ ప్రక్రియ కొనసాగుతుందని, రెండో విడతలో ఆరు రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ సర్ ఫారంలో ఉన్న సంక్లిష్టత లను తొలగించాలన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు,రచన జర్నలిజం కళాశాల ప్రిన్సిపల్ ఆర్. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియ పై మీడియా ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాల్సి ఉందని అలాగే ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత కూడా అభ్యంతరాలు ఉంటే పరిష్కరింప చేసేలా మీడియా కృషి చేయాలని పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధ్యాపకులు డా.యాదగిరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలోపేతం కు సర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ చైర్మన్ అకాడమీ, తెలంగాణ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేయూ మాజీ రిజిస్ట్రార్ సదానందం, డాక్టర్ కూరపాటి రమేష్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, ఉపాధ్యాయులు దామేర ఉపేందర్, రాజ్ మహమ్మద్, పాస్ నాయకులు డాక్టర్ తాడూరి శాస్త్రి, గొడిశాల సత్యనారాయణ గౌడ్, డాక్టర్ నల్లారి శ్రీనివాస్, జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు,డాక్టర్ వంగాల సుధాకర్, డాక్టర్ సంపత్ కుమార్,డి.రామాచారి, డా. మోటె చిరంజీవి, సురేందర్, శ్రవణ్ తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు



డా.సోల్తికిరణ్‌కుమార్‌కు ఘన సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లో పార్ట్ టైం అధ్యాపకునిగా పనిచేస్తున్న డా.సోల్తి కిరణ్‌కుమార్ గౌడ్ ఇటీవల పీహెచ్డీ పూర్తిచేసుకున్న సందర్భంగా కేయు ఫిసికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు కలిసి డా.సోల్తి కిరణ్‌కుమార్ గౌడ్‌ను శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కేయు ప్రిన్సిపాల్ డా.పి.భాస్కర్, కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో కలకలం

డెటాల్ తాగిన ఇద్దరు విద్యార్థులు

ఆసుపత్రి బెడ్ల మీద విద్యార్థులు

జూమ్ మీటింగ్ లో ఉపాధ్యాయులు

ప్రజాసంఘాల పరామర్శ

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని గురుకుల పాఠశాల హాస్టల్ లో శనివారం



అనుమానాస్పద స్థితిలో డెటాల్ తాగిన ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే వివిధ ప్రజాసంఘాల నాయకులు ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.మంథని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ లో ఏ కారణాల వల్ల విద్యార్థులు డెటాల్ తాగారో తెలియాల్సి ఉండగా విద్యార్థులు మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఉండగా సంబంధిత హౌస్ మాస్టర్, హెల్త్ సూపర్వైజర్ యాజమాన్యం, సంబంధిత హాస్టల్ ప్రిన్సిపాల్ ఇతర టీచర్లు ఉన్నత స్థాయి అధికారులతో జూమ్ మీటింగ్ లో ఉన్నామని చెప్పడం పట్ల ప్రజా సంఘాల నాయకులు అగ్రహం వ్యక్తం చేసారు గతంలో మంథని గురుకుల హాస్టల్ లో ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయని ఇంకా ఇలాంటి ఘటనలే తిరిగి పునరావృతం కాకుండా ఉండాలని అన్నారు పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, గురుకులాల్లో విద్యార్థుల భద్రత, ఆహారం, వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు . పరామర్శించిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరైంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బండెల రాజకుమార్ ఉన్నారు.

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త

గూడూరులోని బస్టాండ్ సెంటర్‌లో ఈనెల 24న లారీ ఢీకొని ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ముల విష్ణు మృతి చెందడంతో పాటు మరొకరు గాయాలపాలైన సంఘటనకు సంబంధించి సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మాతంగి అంజిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. మృతుడి తల్లి కొమ్ముల రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

గ్రామదేవతకు జాలభిషేకం

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త

ఈ సంవత్సరం నెలకొని ఉన్న వర్షాభావ పరిస్థితుల నుండి రైతు కుటుంబాలను గట్టెక్కించాలని గత కొన్ని రోజులుగా పలు గ్రామాలలో దేవతలను ప్రార్థిస్తూ పలు కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన రైతు కుటుంబాలు గత శనివారం గూడూరుకు సమీపంలోని అటవీ ప్రాంతంలో గుట్టపై వెలిసి ఉన్న బల్లికొండస్వామికి పూజలు జరిపి రాగా తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా ఈ శనివారం గ్రామంలో బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. అలంకరించిన బిందెలతో జలాన్ని తెచ్చిన రైతు కుటుంబాల మహిళలు వాటితో గ్రామదేవతను అభిషేకిస్తూ వర్షాలు సమృద్ధిగా కురిపించాలంటూ వేడుకున్నారు.

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన పట్టణ బిజెపి పార్టీ నాయకులు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జమ్మికుంట ఆసుపత్రికి డయాలసిస్ సెంటర్ మంజూరు చేసినట్లు ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇంతవరకు దానికి సంబంధించిన వైద్య పరికరాలు రాలేదని, పట్టణంలో 70 మంది వరకు డయాలసిస్ బాధితులు ఉన్నారని, వారు డయాలసిస్ కొరకు హుజూరాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లి రావడం ఆర్థికంగా నష్టపోతున్నారని, ఇప్పటికైనా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు చొరవ తీసుకొవాలని, స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, కనీసం నిరుపేదల, ప్రజా సమస్యలపై స్పందించడం లేదని ఎద్దేవా చేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు కోటిన్నర రూపాయల విలువైన వైద్య పరికరాలు అందించి, పేద రోగులకు ఉపశమనం కలిగిస్తున్నారని, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో



వైద్యులు, టెక్నిషియన్స్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించి ఇరువై నాలుగు గంటలు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షులు ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కనుమల్ల గణపతి, కైలాసకోటి గణేష్, అడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, ఆకుల తిరుపతి, పోచయ్య, నసీరుద్దీన్, పూల్లూరి ప్రశాంత్, తుర్పాటి శంకర్, కొండపర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, బద్రి యాదవ్ , ఎదులాపురం శ్రీనివాస్, చందా సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పల్నాటి సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు

వైద్య చికిత్స కోసం 5వేలు ఆర్థిక సహాయం.



మంగపేట జులై25, ప్రభాతవార్త. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా ఇచ్చారు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు దోమెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల సోషల్ మీడియా ఇంచార్జీ పల్నాటి సంతోష్ తల్లి పల్నాటి రమాదేవి అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి వైద్య చికిత్స నిమిత్తం రూపాయలు 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటుందని, కార్యకర్తల సంక్షేమం పార్టీకి ఎల్లప్పుడూ ముఖ్యమని చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ఆర్ టీ ఐ హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, ములుగు మార్కెట్ కమిటీ సభ్యులు కొమురం బాలన్న,మండల మీడియా ఇంచార్జ్ బసారికారి నాగార్జున్, దోమెడ గ్రామ కమిటీ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లి అధ్యక్షులు సున్నం ఆనందం, ఎండి ఫయాజ్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల సాయి, ఎండి అక్రఫ్ అలీ, సోయం అచ్చయ్య, పాయం సత్యం, తోలెం చిరంజీవి, జాడి శ్రీనివాస్, సాగబోయిన రామయ్య, సురుగు నాగయ్య, గద్దల ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మిజిల్స్, రుబెల్లా వ్యాధుల నిర్మూలనే లక్ష్యం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

ఈ సంవత్సరం చివరి వరకు మిజిల్స్, రుబెల్లా వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి 27వ తేదీ వరకు ప్రత్యేక వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నాగ అనేష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి, తిమ్మాపూర్, గుర్రంపేట, పెద్దాపూర్ ఉపకేంద్రాలను వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, మాతాశిశు సంరక్షణ జిల్లా ఇన్చార్జి అధికారి డాక్టర్ సి.హెచ్. శ్రీకాంత్‌తో కలిసి గ్రామాలను సంయుక్తంగా సందర్శించారు. ఆయా ఉపకేంద్రాలలో అమలవుతున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.హెచ్. శ్రీకాంత్ మాట్లాడుతూ, సిబ్బంది సమయపాలన పాటిస్తూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగీ వంటి సీజనల్ వ్యాధుల



నివారణకు వారానికి కనీసం రెండు రోజుల పాటు ఆశా కార్యకర్తలతో కలిసి తప్పనిసరిగా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించి, సంబంధిత నివేదికలను సకాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమర్పించాలని సూచించారు. వైద్య శిబిరాలు నిర్వహించనున్న గ్రామాల్లో గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ముందుగానే ప్రజలకు సమాచారం అందించి, అధిక సంఖ్యలో ప్రజలు శిబిరాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు నిరోషా, ఫుల్‌బంధ్, కనకలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రత్యేక న్యూరో క్యాంప్

మల్లంపల్లి, ప్రభాతవార్త: నరాలు, మెదడు, వెన్నుపూస సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్న ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో వరంగల్ కొత్తపేటలోని అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఈ నెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల ప్రత్యేక న్యూరో క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ముఖ్యంగా ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాలు, ఆదివాసీ గూడాల్లో నివసించే గిరిజన ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఈ ప్రత్యేక శిబిరంలో ప్రముఖ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. అభిలాష్ గజ్జల రోగులను ప్రత్యక్షంగా పరీక్షించి, వారి ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి అవసరమైన చికిత్సపై నిపుణుల సలహాలు అందించనున్నారు. నిరంతర



తలనొప్పి, పక్షవాతం, మెదడు సంబంధిత వ్యాధులు, చేతులు-కాళ్లలో తిమ్మిర్లు, మెడ నొప్పి, వెన్ననొప్పి, డిస్క్ సమస్యలు, నరాల బలహీనత, వెన్నుపూస వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ క్యాంప్‌లో వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. శిబిరం సందర్భంగా న్యూరో ప్రొఫైల్ రక్త పరీక్షలు కేవలం రూ.1,000కే అందించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. అలాగే సీటీ స్కాన్, ఎన్‌సీఎస్, ఈఈజీ వంటి కీలక నిర్ధారణ పరీక్షలను కూడా ప్రత్యేక రాయితీ ధర రూ.1,000కే నిర్వహించనున్నారు. వెన్నుపూస శస్త్రచికిత్సలు చేయించుకునే వారికి 20 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ క్యాంప్ కొన సాగుతుందని, నరాల సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించే అవకాశం ఉంటుందని వైద్యులు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ముందస్తుగా పేర్లు నమోదు చేసుకుని అపాయింట్‌మెంట్ తీసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. మరిన్ని వివరాల కోసం 94598 75555 సంప్రదించాలని యాజమాన్యం తెలిపింది.

హుజురాబాద్‌లో గొల్ల, కురుమల బోనాల జాతర..

కాలు కదిపిన మున్సిపల్ చైర్ పర్సన్

జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:



ఆషాడమాసం ప్రారంభమైన నాటి నుండి హుజురాబాద్ సబ్ డివిజన్ పరిదిలోని ఏడు మండలాల పరిదిలో ఆటు మున్సిపాలిటీలలో, ఇటు గ్రామాలలో గ్రామ దేవతల ఉత్సవాలు, బోనాలు, పట్నాలు జంతబలులతో కొలాటాలతో పుసుప కుంకుమలతో హోరెత్తుతున్నాయి. శనివారం హుజురాబాద్ పట్టణంలో గొల్ల, కురుమలు బీరన్న బోనాల పండుగ ఉత్సవానికి వందలాది కుటుంబాలు పసుపు, కుంకుమలతో ఆలంకరించిన బోనాలను పైన దీపాలు వెలిగించి ఆట, పాటలతో కోలాటాలతో బీరన్న దేవాలయాలకు బయలుదేరారు. గ్రామ దేవతల ఈ పవిత్ర కార్యక్రమానికి హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు బోనాల ఉత్సవంలో పాల్గొని గొల్ల కురుమలతో పాటు కాలు కదిపి కొలాటం ఆడారు. మహిళలతో కలిసి చైర్‌పర్సన్ సుహాసిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యేడు సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని సుఖశాంతులతో హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చైర్‌పర్సన్ సుహాసిని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమల అధ్యక్షులు మేకల తిరుపతి, కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్రమదానంతో స్వచ్ఛ కమలాపూర్

15వ వార్డులో ఘనంగా పారిశుధ్య కార్యక్రమం

కమలాపూర్: ప్రభాత వార్త."మన ఊరు మన బాధ్యత" అనే నినాదంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న "ఊరు కోసం ఒక రోజు శ్రమదానం" కార్యక్రమం 15వ వారంలోకి అడుగు పెట్టింది. శనివారం ఈ కార్యక్రమాన్ని 15వ వార్డు లో నిర్వ హించారు. కాశీంపల్లి ప్రధాన రహదారి వెంట చెత్తను తొలగించడంతో పాటు, ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ, రోడ్లు, మురికి కాలువలను శుభ్రం చేశారు.ఈ శ్రమదానంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ స్వయంగా పాల్గొని కార్యకర్తలతో కలిసి పనిచేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది మరియు కమలాపూర్ కలాం యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ "స్వచ్ఛ కమలాపూర్ మన కల. ఆ కలను నిజం చేయడానికి గత 14 వారాలుగా ప్రతి శనివారం శ్రమదానం చేస్తున్నాం. పారిశుధ్యం పాటించడంతో పాటు పచ్చదనం పెంచడం మన ప్రధాన లక్ష్యం. పాలకమండలి సభ్యుల సహకారం, విద్యావంతులు, మేధావులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, రైతు, కార్మిక సంఘాల నుంచి వస్తున్న మద్దతు మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. ఊరు పూర్తిగా బాగుపడే వరకు ఇదే స్ఫూర్తితో అందరం కలిసి పనిచేద్దాం" అని పిలుపునిచ్చారు.గ్రామస్తుల భాగస్వామ్యంతోనే ఊరు అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ వారానికి ఒక్క గంట సమయం కేటాయించి స్వచ్ఛతలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య, ఎండవెల్లి మల్లారెడ్డి, గంధసిరి అనీల్, హెడ్ కానిస్టేబుల్ మార్క వెంకటేశ్వర్లు, నాయకులు మార్క అశోక్, పిల్లి సతీష్, గంధసిరి బిక్షపతి, షేక్ ఖాసీం, మోటం సంపత్, ఒస్కుల రత్నం మరియు కలాం యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.చివరగా శుభ్రం చేసిన ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు.

